TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 220 పేజీలు - 08 గురువారం 03 జులై 2025

## ఫార్ములా ఈ..కార్ రేస్ కేసు

### - అరవింద్ కుమార్‌కు ఎసిబి మరోసారి నోటీసులు

**తొలి అక్షరం/హైదరాబాద్,జులై 2:** ఫార్ములా ఈ..కార్ రేస్ కేసులో ఐఎఎస్ అరవింద్ కుమార్‌కు ఎసిబి మరోసారి నోటీసులు జారీ చేసింది. గురువారం ఉదయం 11.30 గంటలకు విచారణకు హాజరు కావాలని ఎసిబి నోటిసుల్లో పేర్కొంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో ఫార్ములా ఈ కార్ రేసింగ్ పోటీలు నిర్వహించిన విషయం తెలిసింది. ఈ ఫార్ములా కార్ రేస్‌లో నిబంధనలకు విరుద్దంగా నిధుల చెల్లింపు జరిగిందన్న అభియోగాలపై ఎసిబి కేసు నమోదు చేసింది. ఈ కేసులో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను ఎ1, ఐఎఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను ఎ2, హెచ్ఎండిఎ మాజీ చీఫ్ ఇంజనీర్ బిఎల్ఎన్ రెడ్డిని ఎ3 నిందితులుగా చేర్చారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, ఐఎఎస్ అరవింద్ కుమార్, బిఎల్ఎన్ రెడ్డిలను ఇప్పటికే ఎసిబి అధికారులు విచారించారు. కెటిఆర్‌ను ఇటీవల విచారించిన అధికారులు ఆయన ఇచ్చిన స్టేట్‌మెంట్‌తో ఐఎఎస్ అరవింద్ కుమార్‌ను విచారించేందుకు నోటిసులు ఇచ్చినట్లు సమాచారం.








### హెల్త్ టూరిజం హబ్‌గా

# హైదరాబాద్ అభివృద్ధి

- కార్పోరేట్ ఆస్పత్రులతో పోటిగా ప్రభుత్వాసుపత్రులు
- బంజరాహిల్స్‌లో ఎఐజి ఆస్పత్రిని ప్రారంభించిన సిఎం
- నాగేశ్వర్ వైద్య సేవలను అభినందించిన రేవంత్

**తొలి అక్షరం/హైదరాబాద్,జులై 2:** వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆసుపత్రులు నిర్మాణంలో ఉన్నాయని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులతో పోటీపడి ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అందిస్తామని స్పష్టంచేశారు .ఒకప్పుడు ఉన్న ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థపోయి ఇప్పుడు స్పెషలిస్ట్ డాక్టర్స్ రోజులు వచ్చాయన్నారు. హెల్త్ ప్రొఫైల్ క్రియేట్ చేయడం ద్వారా దీన్ని బ్రేక్ చేయొచ్చని సీఎం అన్నారు. ప్రపంచ దేశాలతో పోటీ పడగలుగుతున్నామని చెప్పడానికే మిస్ వరల్డ్ పార్టిసిపెంట్స్‌కు ఏఐజీ హాస్పిటల్ విజిట్ లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. గరంలోని బంజారాహిల్స్‌లో ఏఐజీ ఆస్పత్రిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. నగర ప్రజలకు రెండో అతిపెద్ద హాస్పిటల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినందుకు డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని అభినందించారు. హైదరాబాద్, తెలంగాణకు నాగేశ్వర్ రెడ్డి గొప్ప పేరు తీసుకొచ్చారని.. ఆయన సేవలను గుర్తించి కేందప్రభుత్వం పద్మవిభూషణ్ ఇచ్చిందని తెలిపారు. నాగేశ్వర్ రెడ్డి భారతరత్నకు అర్హులన్నారు. ఆయనకు భారతరత్న వచ్చేలా తెలంగాణ నుంచి తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు. 66 దేశాల నుంచి పేషంట్స్ ఏఐజీ ఆసుపత్రిలో చికిత్సకు వస్తున్నారని ఇది గర్వకారణ మన్నారు. ఇకపోతే గోశామహల్ లో నూతన ఉస్మానియా ఆసుపత్రిని నిర్మించబోతు న్నామని.. పనులు కూడా ప్రారంభమయ్యాయని అన్నారు.

మిగతావి 2లో

## మృతుల కుటుంబాలకు

# కోటి పరిహారం

- అన్ని బీమా క్లైయిమ్‌లు అందిస్తాం
- క్షతగాత్రుల వైద్య ఖర్చుల బాధ్యత మాదే
- ప్రమాదంలో 40 మంది మృతి..33మందికి గాయాలు
- ప్రభుత్వ దర్యాప్తుకు పూర్తిగా సహకరిస్తాం
- కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటన



**తొలి అక్షరం/సంగారెడ్డి, జూలై 02:** పాశమైలారంలో జరిగిన ప్రమాదంపై సిగాచీ కంపెనీ స్పందించింది. పరిశ్రమలో పేలుడు కారణంగా 40 మంది మృతి చెందారని, మరో 33 మంది గాయపడినట్లు పేర్కొంది. మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ప్రమాదంలో గాయపడిన వారికి పూర్తి వైద్యం అందిస్తామని, అన్ని బీమా క్లెయిమ్ ఇస్తామని స్పష్టం చేసింది. బాధిత కుటుంబాలకు అన్నివిధాలా అండగా ఉంటామని సిగాచీ కంపెనీ హామీ ఇచ్చింది. ఈ మేరకు సిగాచీ తరపున కంపెనీ సెక్రటరీ వివేక్

మిగతావి 2లో

## మేడారం సమ్మక్క జాతర తేదీలు ఖరారు

### - జనవరి 28 నుంచి 31 వరకు నాలుగు రోజుల జాతర



**తొలి అక్షరం/ములుగు,జులై2:** ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన మేడారం మహాజాతర తేదీలు ఖరారయ్యాయి. 2026, జనవరి 28వ తేదీ నుంచి 31వ తేదీ వరకు (నాలుగు రోజుల పాటు) జాతర జరుగనుందని పూజారుల సంఘం ప్రకటించింది. సమ్మక్క-సారలమ్మ పూజారుల సంఘం 2026

మిగతావి 2లో

## దేశానికి మోడల్‌గా తెలంగాణ


# డిజాస్టర్ మేనేజిమెంట్

- తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ పునర్వ్యవస్థీకరణ
- దీపరివాహక ప్రాంత నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు
- రెవెన్యూ,సమాచార పౌరసంబంధాల శాఖమంత్రి పొంగులేటి



**తొలి అక్షరం/హైదరాబాద్,జులై 2:** ప్రకృతి వైపరీత్యాలను సమర్ధవంతంగా ఎదుర్కొని వీలైనంత వరకు ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ఉండేలా తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్ అధారిటీని బలోపేతం చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. దేశానికి ఒక మోడల్‌గా ఉండేలా వ్యవస్థను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణా సంస్థ ను పునర్‌వ్యస్థీకరించినట్లు వెల్లడించారు. ఈ సంస్థకు గౌరవ ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా ఉంటారని ఇందులో రెవెన్యూ, హోమ్, ఆర్థిక, వైద్య ఆరోగ్యం, భారీ నీటిపారుదల, రహదారులు భవనాలు, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రులు సభ్యులుగానూ, చీఫ్ సెక్రటరీ మెంబర్ కన్వీనర్‌గాను, రెవెన్యూశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ప్రత్యేక ఆహ్వానితునిగా ఉంటారని తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో గోదావరి మరియు కృష్ణా నదీ

మిగతావి 2లో



## తెలంగాణలో విస్తారంగా వర్షాలు

### - అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

**తొలి అక్షరం/హైదరాబాద్,జులై 2:** తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రెండురోజులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం సైతం పడనుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో మంగళవారం ఉదయం నుంచి వర్షం కురుస్తోంది. విత్తనాలు వేసి వర్షం కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్న రైతులకు ఇది శుభవార్త అనే చెప్పాలి. ఆదిలాబాద్, మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్,

మిగతావి 2లో

## బనకచర్లపై దుష్ప్రచారాలు

# ఆపండి

- అసెంబ్లీలో మేం చర్చకు సిద్దం..మీరు సిద్దమా..?
- సిఎం రేవంత్‌కు బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు సవాల్




**తొలి అక్షరం/హైదరాబాద్,జులై 2:** బనకచర్లపై అసెంబ్లీలో చర్చకు తాము రెడీ.. సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమా అని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు సవాల్ విసిరారు. బనకచర్లపై అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డిని నిలదీస్తామని అన్నారు. బుధవారం తెలంగాణ భవన్‌లో హరీష్‌రావు మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. . అసెంబ్లీలో బనకచర్లపై చర్చ జరుగుతున్నప్పుడు తమ మైక్ కట్ చేయకూడదని కోరారు. రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమ ద్రోహి.. సీఎం హోదాలోనూ రేవంత్‌రెడ్డి తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని ఆరోపణ లు చేశారు. రేవంత్‌రెడ్డి తెలంగాణకు పట్టిన అబద్దాల వైరస్ అని మాజీ మంత్రి హరీష్‌రావు ఎద్దేవా చేశారు. బయట వారికి సద్దులు

మిగతావి 2లో

## నాకు వేరే ఆప్షన్ లేదు..

### - సీఎం పదవిపై డీకే శివకుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు..!



**తొలి అక్షరం/కర్నాటక,జూలై 02:** కర్నాటక ముఖ్యమంత్రి మార్పుపై ఇటీవల పెద్ద ఎత్తున వార్తలు వచ్చాయి. డీకే శివకుమార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించనున్నారనే ప్రచారం జరిగింది. అయితే, వార్తలకు కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చెక్ పెట్టారు. డీకే శివకుమార్‌తో కలిసి బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఐదేళ్లు తానే కర్నాటక ముఖ్యమంత్రిగా కొనసాగుతానని ఆయన స్పష్టం చేశారు. ఇందులో ఎవరికి సందేహాలున్నాయని ప్రశ్నించారు. సీఎం మార్పుపై ప్రతిపక్ష పార్టీ బీజేపీ, జేడీఎస్ చేస్తున్న వ్యాఖ్యలను ఆయన

మిగతావి 2లో

## బిజెపి అధ్యక్ష ఎన్నికకు సమాయత్తం

### - పలు రాష్ట్రాల్లో పూర్తియన అధ్యక్షుల ఎన్నిక



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జూలై 02:** బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడి ఎన్నిక పక్రియ మరింత వేగవంతమైంది. ఇందులో భాగంగా 7 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాలకు పార్టీ అధ్యక్షులను బీజేపీ నియమించింది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధప్రదేశ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, మిజోరం, పుదుచ్చేరి, అండమాన్ నికోబార్ ఐలాండ్స్‌కు కొత్త అధ్యక్షులను నియమించింది. బీజేపీ సంఘటన్ పర్వ్ (ఆర్గనైజేషనల్ డ్రైవ్) రెండో దశలో భాగంగా మొత్తం తొమ్మిది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కొత్త అధ్యక్షులను నియమించింది. రాబోయే రెండు రోజుల్లో పశ్చిమబెంగాల్, ఒడిశా రాష్ట్రాల కొత్త అధ్యక్షులను ప్రకటించనున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి.

మిగతావి 2లో

## మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

(మొదటి పేజీ తరువాయి)

కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు. 'ప్రమాదంలో 40 మంది మృతి చెందారు. 33 మందికి గాయాలయ్యాయి. మృతుల కుటుంబాలకు పరిశ్రమ నుంచి కోటి పరిహారంతో పాటు అన్ని రకాల బీమా క్లెయిమ్ చెల్లిస్తాం. గాయపడ్డ వారికి పూర్తి వైద్యం అందిస్తాం. బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం. పరిశ్రమ ప్రమాదంపై నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్‌కి లేఖ రాశాం. మూడు నెలల పాటు కంపెనీ కార్యకలాపాలు మూసివేస్తున్నాం. ప్రమాదానికి రియాక్టర్ పేలుడు కారణం కాదు. ప్రమాదంపై తెలంగాణ ప్రభుత్వం దర్యాప్తు చేస్తుంది. ప్రభుత్వం దర్యాప్తు నివేదిక కోసం వేచి చూస్తున్నాం' అని సిగాచీ కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రమాదం ఘటనకు సంబంధించి దర్యాప్తుకు సహకరిస్తామని.. నిబంధనలు పాటిస్తాం అని ప్రకటనలో తెలిపింది. ప్రమాదంలో గాయపడిన వారికి సాయం చేయటంతో పాటు వారి కుటుంబాలకు పునరావాసం కల్పిస్తామని వివేక్ కుమార్ పేర్కొన్నారు. 35 ఏళ్లలో ఎలాంటి ప్రమాదం జరగలేదని.. ఇది ఘోర ప్రమాదని పేర్కొన్నారు. 3 నెలల పాటు కంపెనీని తాత్కాలికంగా మూసివేస్తున్నా ప్రకటించారు. కంపెనీని పదేళ్ల క్రితం ఎలాంగో గౌడకు లీజుకు ఇచ్చామని.. కంపెనీ బాధ్యతలు ఆయనే చూస్తున్నారని తెలిపారు. పేలుడు ఘటనలో ఎలాంగో గౌడ చనిపోవటంతో వివరాలు తెలియడం లేదని తెలిపారు. కంపెనీ ఉద్యోగి యశ్వంత్ ఇచ్చిన కంప్లైంట్ తో కేసు నమోదయ్యింది. కంపెనీలో వాడుతున్న పాత మిషనరీ కారణంగా పేలుడు సంభవించినట్లు ఎఫ్ఐఆర్ లో పోలీసులు పేర్కొన్నారు.

## మేడారం సమ్మక్క జాతర తేదీలు ఖరారు

(మొదటి పేజీ తరువాయి)

మేడారం మహాజాతర తేదీలను ఖరారు చేసి దేవాదాయ శాఖకు పంపించింది. త్వరలోనే దేవాదాయ శాఖ దీనికి ఆమోదం తెలుపనుంది. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో సమ్మక్క-సారలమ్మల జాతర వచ్చే ఏడాది జనవరి 28వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరుగనుండగా,28వ తేదీన కన్నెపల్లి నుంచి సారలమ్మ, 29వ తేదీన చిలకలగుట్ట నుంచి సమ్మక్క మేడారం గద్దెలకు చేరుకుంటారని పూజారుల సంఘం తెలిపింది. 30వ తేదీన భక్తులు సమ్మక్క-సారలమ్మలకు మొక్కులు చెల్లించుకుంటారు. ఇక 31వ తేదీన అమ్మవార్ల వనప్రవేశం ఈ జాతర ముగుస్తుందని పూజారుల సంఘం ప్రకటించింది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఈ మేడారం మహాజాతరను నిర్వహిస్తుంటారు. తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన ఈ మేడారం జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాలనుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తుంటారు.

## తెలంగాణలో విస్తారంగా వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

ములుగు, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఈరోజు వర్షాలు కురవనున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో గంటకు 30-40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు కూడా వీయనున్నాయి. హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం పడనుంది. రాష్ట్రంలో ఉరుములతో కూడిన వర్షం పడనున్న నేపథ్యంలో జనాలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిశాయి. మంగళవారం మహబూబాబాద్ జిల్లా గార్లలో 85.3 మిమీ వర్షం కురిసింది. భద్రాద్రి జిల్లా బుర్గంపహాడ్‌లో 72.3 మిమీ, ఖమ్మం జిల్లా సింగరేణి ప్రాంతంలో 62 మిమీ వర్షం పడింది. జీహెచ్ఎంసీ పరిధిలోని సెంట్రల్ / సౌత్ సిటీలో మోస్తరు వర్షాలు నమోదయ్యాయి. షేక్‌పేట 43.8 మిమీ, బంజారాహిల్స్ 43 మిమీ, ఖైరతాబాద్ 40 మిమీ, గన్‌ఫౌండ్రీ 37 మిమీ, మలక్‌పేట 37 మిమీ వర్షం కురిసింది.

## బిజెపి అధ్యక్ష ఎన్నికకు సమాయత్తం

(మొదటి పేజీ తరువాయి)

దీంతో ఇంతవరకూ 28 రాష్ట్రాల్లో విజయవంతంగా అంతర్గత సంస్థాగత ఎన్నికలు పూర్తయ్యాయి. జాతీయ అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియకు కనీసం 19 రాష్ట్రాల్లో పార్టీ అధ్యక్షుల ఎన్నిక తప్పనిసరి. ఉత్తరప్రదేశ్, గుజరాత్, కర్ణాటక, ఢిల్లీ, హర్యానా వంటి కీలక రాష్ట్రాల్లో ఇంటర్నల్ ఎలక్షన్ పూర్తికాగానే బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక జరుగుతుందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ క్రమంలో ఎపికి మాధవ్, తెలంగాణకు రామచంద్రరావుల ఎన్నికైన సంగతి తెలిసిందే.

## నాకు వేరే ఆప్షన్ లేదు..

(మొదటి పేజీ తరువాయి)

కొట్టిపడేశారు. వారంతా పార్టీ అధిష్టానమా? ప్రశ్నించారు. డీకే శివకుమార్ మాట్లాడుతూ తనకు మరో ఆప్షన్ లేదని వ్యాఖ్యానించారు. తనను ముఖ్యమంత్రిని చేయాలని ఎవరికీ అడగలేదని.. నాయకత్వ మార్పు అంశంపై బహిరంగ ప్రకటనలు చేసే నాయకులకు నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు. అందరూ కష్టపడి పని చేశారని, తనలాంటి లక్షలాది మంది కార్యకర్తలు పని చేశారని.. మనం మొదట వారి గురించి ఆలోచించాలన్నారు. సిద్ధ రామయ్యకు మద్దతు ఇవ్వడం తప్ప తనకు 'వేరే మార్గం' లేదని తెలిపారు. 'నా దగ్గర ఏ ఆప్షన్ ఉంది? నేను ఆయనకు మద్దతు ఇవ్వాలి. దానికి నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. పార్టీ హైకమాండ్ ఏం చెప్పినా.. ఏం నిర్ణయించినా అదే జరుగుతుంది. నేను ఇప్పుడు ఏం చర్చించాలనుకోవడం లేదు. లక్షలాది మంది కార్యకర్తలు ఈ పార్టీకి మద్దతు ఇస్తున్నారు' అంటూ డీకే శివకుమార్ వ్యాఖ్యానించారు.సిద్ధరామయ్య నాయకుడిగా ఉండడం పార్టీలో 'ఎలాంటి అసంతృప్తి' లేదని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. అయితే, ఇటీవల కర్నాటక ముఖ్యమంత్రిని మార్చబోతున్నట్లుగా వార్తలు వచ్చాయి. పలువురు ఎమ్మెల్యేలు చేసిన వ్యాఖ్యలు సైతం ఇందుకు బలాన్ని చేకూర్చాయి.

## హెల్త్ టూరిజం హబ్‌గా హైదరాబాద్ అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

నిర్మాణంలో ఉన్న వివిధ ఆసుపత్రులు పూర్తయితే మొత్తం 7 వేల పడకలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నామని.. అందులో హెల్త్ టూరిజం ఒక చాప్టర్‌గా ఉంటుందని సీఎం తెలిపారు. హైదరాబాద్‌ను హెల్త్ టూరిజం హబ్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని.. అందులో భాగంగానే డాక్టర్ నోరి దత్తాత్రేయుడిని క్యాన్సర్ కేర్ సలహాదారుడిగా నియమించామన్నారు. తెలంగాణ రాష్ట్రం చేపట్టే ప్రణాళికలో డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని కూడా భాగస్వాములు కావాల్సిందిగా ముఖ్యమంత్రి కోరారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు ప్రభుత్వం పేదలకు ఉచిత వైద్యం అందిస్తోందన్నారు. సమస్య రాకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాల్సిన అవసరం ఉందని.. ఇందుకు సరైన విధానంతో ముందుకు వెళుతున్నామని వెల్లడించారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు హెల్త్ ప్రొఫైల్ కార్డును క్రియేట్ చేయాలని భావిస్తున్నామన్నారు. ఒక యూనిక్ ఐడీతో ఈ హెల్త్ ప్రొఫైల్ కార్డులు ఉంటాయని తెలిపారు. వైద్య రంగం అభివృద్ధికి రూ.11500 కోట్లు కేటాయించామని.. రూ.21500 కోట్లు విద్యా రంగం అభివృద్ధికి కేటాయించామని తెలిపారు. పేదలకు ఉచిత వైద్యం, నాణ్యమైన విద్య అందించాలనే ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నాని పేర్కొన్నారు. వైద్యులు ఏడాదిలో ఒక నెల రోజులు సామాజిక బాధ్యతగా ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలందించాలన్నారు. సాంకేతిక రంగంలో ప్రపంచంలో హైదరాబాద్ కూడా ఒక వేదికగా మారిందని అన్నారు. మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి హైదరాబాద్‌కు డైరెక్ట్ కనెక్టివిటీ పెంచేలా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నామని.. కనెక్టివిటీ పెరిగితే హైదరాబాద్ మరింత అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## దేశానికి మోడల్‌గా తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్

(మొదటి పేజీ తరువాయి)

పరివాహక జిల్లాల్లో వరద నిర్వహణపై ఆయా జిల్లాల కలెక్టర్లు , ఇతర ఉన్నతాధికారులతో చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావు, విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 'వాతా వరణ మార్పుల వల్ల ఆకస్మికంగా వచ్చే వరదలు, వర్షాల సమాచారాన్ని ఐఎండీతో సమన్వయం చేసుకొని శాస్త్రీయంగా విశ్లేషించుకొని ఎప్పటికప్పుడు పై స్థాయి నుంచి కింది స్థాయి వరకు అందించేలా వ్యవస్థను రూపొందించుకోవాలి. సమాచార వ్యవస్థ మరింత బలోపేతం కావాలని అన్నారు. రాష్ట్ర స్థాయిలో వర్షాలు, వరదలకు సంబంధం ఉన్న ఇరిగేషన్, విద్యుత్, హెల్త్, వ్యవసాయం, పోలీస్, రవాణా తదితర విభాగాలకు ప్రత్యేక నోడల్ అధికారులను నియమిస్తున్నాం. ప్రకృతి వైపరీత్యాలను మనం అడ్డుకోలేం కానీ వాటి ప్రభావాన్ని తగ్గించడానికి ముందస్తుగా పటిష్టమైన చర్యలు తీసుకుంటే నష్టాన్ని వీలైనంతవరకు తగ్గించగలుగుతాం. ప్రధానంగా కృష్ణా గోదావరి పరీవాహక ప్రాంతాల అధికార యంత్రాంగం వరద ముంపును ముందుగానే గుర్తించి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి. దీనివలన మనం నష్టాన్ని తగ్గించినవారమవుతాం అన్నారు.నదీపరివాహక ప్రాంతాల్లో ఏ మేరకు వరద ఉధృతి వస్తే ఏఏ గ్రామాలు ముంపునకు గురౌతాయోనన్న సమాచారాన్ని నీటిపారుదల శాఖ ముందుగానే అందించాలి. ఇతర రాష్ట్రాలలో వచ్చే వరద వివరాలు, స్థానికంగా పడిన వర్షం వివరాలు, ఎంత నీటిని విడుదల చే?స్తారనే విషయాలు సవివరంగా ఉండాలి. నదీ పరివాహక ప్రాంతాల్లోని నివాసితులను వరదలు వచ్చిన ప్రతిసారీ సురక్షిత ప్రాంతాలకు తరలించడం కంటే వారికి శాశ్వత నివాసం కల్పించాలి. ఇందుకు సంబంధించి నివాసితుల వివరాలను గుర్తిస్తే అదనపు కోటా కింద ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తామని తెలిపారు. భారీ వర్షాలు, వరదల సమయంలో వాగుల్లో వంకల్లో చెరువుల్లో చిక్కుకున్నవారిని రక్షించడానికి ఎయిర్ లిఫ్ట్ మెకానిజాన్ని సిద్ధం చేసుకోవాలి. ఈ ఎయిర్ లిఫ్ట్ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల గత ఏడాది నా నియోజకవర్గం పాలేరులో చిక్కుకున్న బాధితులను రక్షించుకోలేకపో యానని ఈ సందర్భంగా మంత్రిగారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎయిర్ లిఫ్ట్ మెకానిజం ఏవిధంగా ఉండాలి, విపత్తు సంభవించిన ప్రాంతానికి ఏవిధంగా చేరుకోవాలి వంటి అంశాలపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, సెక్రటరీ శివశంకర్, అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్, పంచాయితీరాజ్ కమిషనర్ సృజన, సిపిడిసిఎల్ డైరెక్టర్ ముష్రాఫ్ అలీ, వ్యవసాయ సహకార శాఖ డైరెక్టర్ బి. గోపి. ఐఎండీ అధికారిణి నాగరత్నం. సివిల్ సప్లయిస్ డైరెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## బనకచర్లపై దుష్ప్రచారాలు ఆపండి

(మొదటి పేజీ తరువాయి)

కడుతూ.. ఇంటి మనిషి కేసీఆర్‌పై నిందలు వేస్తున్నారని ధ్వజమెత్తారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ .. హైదరాబాద్‌లో కాకుండా అమరావతి నుంచి ఇచ్చినట్లుందని విమర్శించారు. ఉత్తమ్ పీపీటీ.. ఏపీ సీఎం చంద్రబాబు తయారు చేశాడా అనే అనుమానం కలుగుతోందని అన్నారు. చంద్రబాబు తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకున్న విషయాన్ని పీపీటీలో ఎందుకు చూపించలేదని ప్రశ్నించారు. అహంకారంతో మాట్లాడితే.. రేవంత్‌ను ప్రజలు పాతాళానికి తొక్కుతారని హెచ్చరించారు. తెలుగుదేశం, చంద్రబాబుతో ఉన్న అనుబంధాన్ని రేవంత్‌రెడ్డి ఇంకా మర్చిపోలేకపోతున్నారని విమర్శించారు మాజీ మంత్రి హరీష్‌రావు. విభజన హామీల ముసుగులో ప్రజాభవన్ వేదికగా బనకచర్ల ఒప్పందం కుదిరిందని, ప్రజాభవన్ వేదికగా 2024 జులై 6వ తేదీన రేవంత్ తెలంగాణకు మరణశాసనం రాశారని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపణలు చేశారు. సెప్టెంబర్ 23వ తేదీన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా బెజవాడ పోయి బజ్జీలు తిని బనకచర్లకు పచ్చజెండా ఊపారని విమర్శించారు. బీఆర్ఎస్ పోరాటంతోనే కేంద్ర ప్రభుత్వం బనకచర్లకు అనుమతులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ చచ్చిన పాము అయితే.. ఎందుకు తమపై విమర్శలు చేస్తున్నారని నిలదీశారు. కేసీఆర్ పేరు ఎత్తకుండా ఒక్కసారైనా రేవంత్‌రెడ్డి ఉండగలరా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా కాకుండా.. రేవంత్‌రెడ్డి ఇంకా ప్రతిపక్ష నేత మాదిరిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇరు రాష్ట్రాలు కూర్చుని ఆమోదయోగ్యంగా మాట్లాడుకుందామని మాత్రమే కేసీఆర్ అన్నారని తేల్చిచెప్పారు మాజీ మంత్రి హరీష్‌రావు.÷ఖఆర్ఎస్ హయాంలో బనకచర్లపై ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని మాజీ మంత్రి హరీష్‌రావు క్లారిటీ ఇచ్చారు. రేవంత్‌రెడ్డే సతీసమేతంగా ఉత్తమ్‌ను విజయవాడ పంపించారని ఆరోపించారు. చాలా రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క ఎమ్మెల్యే, ఎంపీ సీటు కూడా గెలవలేదని.. అంతమాత్రాన ఆ పార్టీ చచ్చిన పాము అవుతుందా అని ప్రశ్నించారు. చచ్చిన పాము ముచ్చట్లు రేవంత్‌రెడ్డి రాహుల్ గాంధీకి చెప్పుకోవాలని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి చెప్పేవన్నీ అబద్దాలేనని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర హక్కుల కోసం కాకుండా.. రాజకీయ ప్రయోజనాల కోసమే రేవంత్ మాట్లాడుతున్నారన్ని ÷ర్ అయ్యారు. బనకచర్లపై మంత్రి ఉత్తమ్ ఇచ్చిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌కు ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలను ఎందుకు పిలవలేదని మాజీ మంత్రి హరీష్‌రావు ప్రశ్నల వర్షం కురిపించారు.

## మరోమారు పాశమైలారానికి మంత్రి దామోదర

- మీనాక్షి, మహేశ్ కుమార్ గౌడ్‌ల రాక
- మంత్రిని నిలదీసిన బాధిత కుటుంబాలు

**తొలి అక్షరం/సంగారెడ్డి,జులై2:** సిగాచి పరిశ్రమ వద్దకు చేరుకున్న మంత్రి దామోదర రాజనర్సింహను బాధితులు నిలదీసారు. ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి బుధవారం ఉదయం ఘటనా స్థలికి చేరుకున్నారు. మంత్రి వెంట తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, జగ్గారెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా ప్రమాద స్థలిని వారు పరిశీలించారు. అయితే అధికారుల ముందు బాధితుల బంధువులు ఆందోళనకు దిగారు. మంత్రి దామోదరతో బాధితులు వాగ్వాదానికి దిగారు. మూడు రోజులైనా తమ వారి ఆచూకీ చెప్పడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చర్యలు చేపడతామంటూ బాధితులను మంత్రి దామోదర రాజనర్సింహ సముదాయించారు.అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. సిగాచి ప్రమాద ఘటనలో ఇప్పటి వరకు 36 మృతదేహాలు లభ్యమయ్యాయని.. 13 మంది మిస్సింగ్‌లో ఉన్నారని తెలిపారు. 11 మంది మృతదేహాలను అప్పగించామన్నారు. ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్ వచ్చాక మిగిలిన మృతదేహాలను వాళ్ళ కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని అన్నారు. ప్రతిపక్షాలు దీన్ని రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ఘటనను ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని స్పష్టం చేశారు. కంపెనీ యజమాని అందుబాటులోకి వచ్చారని.. ఇప్పటికే కంపెనీపై కేసు నమోదు చేయించామన్నారు. మిగిలిన శిథిలాలు తొలగిస్తే మిగతా 11 మంది ఆచూకీ లభించే అవకాశం ఉందని మంత్రి దామోదర వెల్లడించారు. ఈ ఘటనను కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ సీరియస్‌గా తీసుకున్నారని రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. బాధితులకు నష్టపరిహారాన్ని ప్రభుత్వం ఇప్పటికే చెల్లించిందని.. కంపెనీ నుంచి కూడా బాధితులకు నష్టపరిహారం అందజేసేలా చూస్తామని అన్నారు. ఈ ఘటనపై ఇప్పటికే కమిటీ వేశామని మీనాక్షి తెలియజేశారు. ముఖ్యమంత్రి , మంత్రులు ఈ ఘటనపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.



క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందిస్తున్నామని చెప్పారు. మృతదేహాలను ప్రత్యేకంగా ఫ్రీజర్లలో మార్చురీలో భద్రపరిచామన్నారు. గాయపడిన వారికి కంపెనీ పరంగా ఆదుకుంటామన్నారు. ఈ ఘటనను ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. మరోవైపు సిగాచి పరిశ్రమలో మూడోరోజు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. భారీ క్రేన్లు, జేసీబీలతో శిథిలాల తొలగింపు పనులు కొనసాగుతున్నాయి. అయితే తమ వారి ఆచూకీ తెలియడంలేదంటూ ఘటనా స్థలిలో బంధువుల ఆందోళనకు దిగారు.

# ప్రతి విద్యార్థి ఇంటర్ పూర్తి చేయగలగాలి

- డ్రాపవుట్స్‌కు గల కారణాలను పరిశీలించండి
- చాకలి ఐలమ్మ వర్సిటీ నిర్మాణ టెండర్లు త్వరగా ఖరారు
- విద్యా శాఖపై సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్,జులై 2:** పదో తరగతిలో ఉత్తీర్ణులైన ప్రతి ఒక్క విద్యార్థి తప్పనిసరిగా ఇంటర్మీడియట్ పూర్తి చేసేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పదో తరగతిలో పెద్ద సంఖ్యలో ఉత్తీర్ణత కనిపిస్తోందని ఇంటర్మీడియట్ పూర్తయ్యే సరికి ఆ సంఖ్య గణనీయంగా తగ్గిపోవడానికి గల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. విద్యా శాఖపై కమాండ్ కంట్రోల్‌లో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ దశ కీలకమైనందున.. ఆ దశలో విద్యార్థికి సరైన మార్గదర్శకత్వం లభించాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. ఇతర రాష్ట్రాల్లో 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉంటుందని.. అక్కడ డ్రాపౌట్స్ సంఖ్య తక్కువగా ఉందని అధికారులు సీఎంకు తెలియజేశారు. ఇంటర్మీడియట్ వేరుగా.. 12వ తరగతి వరకు పాఠశాలలు ఉన్న రాష్ట్రాల్లో అధికారులు అధ్యయనం చేసి ఈ విధానంపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ



విషయంలో విద్యా కమిషన్, ఆ విభాగంలో పని చేసే ఎన్జీవోలు, పౌర సమాజం సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకోవాలని సీఎం సూచించారు. ఇంటర్మీడియట్ విద్య మెరుగుకు అన్ని దశల్లో చర్చించి శాసనసభలోనూ చర్చకు పెడతామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇంటర్మీడియట్‌లో విద్యార్థుల చేరికతో పాటు వారి హాజరుపైనా దృష్టిపెట్టాలన్నారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్స్ స్కూళ్ల నమూనాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. ప్రతి పాఠశాల ఆవరణలో భారీ జాతీయ జెండా ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. పాఠశాలల నిర్మాణం ప్రక్రియను వేగవంతం చేయాలని , నిర్మాణాల ప్రగతిపై ప్రతి వారం తనకు నివేదిక సమర్పించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలో బాలురకు ఒకటి, బాలికలకు ఒకటి యంగ్ ఇండియా రెసిడెన్షియల్స్ స్కూళ్ల నిర్మాణాలను చేపడతామన్నారు. ఇప్పటికే ఒక్కో పాఠశాలకు సంబంధించి స్థల సేకరణ పూర్తయినందున, రెండో పాఠశాలకు సంబంధించిన స్థల గుర్తింపు, సేకరణ ప్రక్రియపై దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం నిర్మాణ నమూనాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. పలు మార్పులను సూచించారు. సాధ్యమైనంత త్వరగా టెండర్ల ప్రక్రియను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, విద్యా శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిత, జేఎన్టీయూ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరులో మెడికేర్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యధికారి రవి రాథోడ్





**తొలి అక్షరం/తొర్రూర్ జులై.02:** బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ఆధ్వర్యంలో తొర్రూర్ పట్టణంలోని మెడికేర్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు అత్యావసర సేవలకి సంబంధించిన ఫోన్ నంబర్స్ ని, వారు అంధించే సేవలకు తీసుకునే రుసుములకు సంబంధించిన దరల పట్టికను, ఆసుపత్రులలో పనిచెయు డాక్టర్ ల వివరాలు ఆసుపత్రి రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, పిసిపిఎన్‌డిటి సర్టిఫికేట్ లను కూడా అందరికీ కనిపించే విదంగా ప్రదర్శించాలని, అలాగే ఫైర్ కు సంబంధించిన పరికరాలను అమర్చుకోవాలని తెలిపారు. ఆసుపత్రిలో సూచికల బోర్డు లను ఏర్పాటు చేయాలని, పనిచెయు సిబ్బంది యొక్క వివరాలను, వారి యొక్క అర్హత సర్టిఫికెట్ ల ను ఆసుపత్రులలో వుంచాలని, ఒకవేళ సిబ్బంధిని గాని డాక్టర్ లను కానీ మార్చినట్లైతే, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయమునకు అట్టి వివరములు ముందు గానే తెలియ పరచాలని, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు ఇచ్చిన సర్టిఫికెట్స్ ను రెన్యూవల్ చేయించుకోవాలని ఆయన పేర్కొన్నారు. విదేశాలలో ఎంబిబిఎస్ చదువుకొని వచ్చిన వారు భారత ప్రభుత్వం వారు నిర్వహించే అర్హత పరీక్ష ఉత్తీర్ణత చెందాలని, అంతేకాకుండా వారి డిగ్రీలు ఎంబిబిఎస్ కు మాత్రమే సమానమని ఎం.డి అని రాసుకోకూడదని ఒకవేళ ఎవరైనా అలా రాసి ప్రజలను తప్పుధోవ పట్టిస్తే వారిపైన క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ విధ్యాసాగర్ డిప్యూటీ పారామేడికల్ ఆధికారి వనాకర్ రెడ్డి లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు ఉచిత స్కూల్ బ్యాగ్స్, పలకలు, వాటర్ బాటిల్స్ పంపిణి

- పంపిణీ చేసిన జాతీయ మానవ హక్కుల మరియు క్రైమ్ కంట్రోల్ బ్యూరో బృందం
- అందరూ ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయాలి: జాతీయ మానవ హక్కుల మరియు క్రైమ్ కంట్రోల్ బోర్డు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్కాకుల అనిల్ కుమార్
- ముఖ్యఅతిథిగా హాజరైన పట్టణ సీఐ పి.విజయకుమార్





**తొలి అక్షరం/షాద్ నగర్,జులై 02:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం లో ఉన్న వెంకటేశ్వర కాలనీ లో గల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు జాతీయ మానవ హక్కుల మరియు క్రైమ్ కంట్రోల్ బోర్డు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్కాకుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత స్కూల్ బ్యాగ్స్, పలకలు మరియు వాటర్ బాటిల్స్ జాతీయ మానవ హక్కుల మరియు క్రైమ్ కంట్రోల్ బోర్డు బృందం పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షాద్ నగర్ టౌన్ సిఐ పి. విజయ్ కుమార్, తెలంగాణ జాతీయ మానవ హక్కుల మరియు క్రైమ్ కంట్రోల్ బోర్డు అధ్యక్షులు సురేష్ సింగ్ రాజ్ పురోహిత్ మరియు తెలంగాణ రాష్ట్ర లీగల్ అడ్వైజర్ చందాన జైన్, మరియు మహిళా లీగల్ అడివైజర్ దుర్గా దేవి లోథ్, అలాగే ఫరూక్ నగర్ మండల్ ఎంఈఓ మనోహర్, హెడ్ మాస్టర్ శశికళ హాజరయ్యారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్కాకుల అనిల్ కుమార్ మాట్లాడుతూ అందరూ మంచి పనులు చేయాలని మన షాద్ నగర్ పట్టణంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు ప్రతి ఒక్కరూ సేవాభావంతో చేయాలని అన్నారు.గడ్డమీది శ్రీహరి జనరల్ సెక్రటరీ, అదెట్ల శివ సాయి తరుణ్ వైస్ ప్రెసిడెంట్ , జి. శ్రీధర్, చిర్ర సందీప్, లింగాల విజయ్ కుమార్, కొవ్వూరి శివ, రావిర్యాల శ్రీధర్ చారి, ఆరె సందీప్, నవీన్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ షాద్ నగర్ ఎంఈఓ కార్యాలయం ముందు ఆందోళన

- శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలని అని ఎబివిపి డిమాండ్
- తల్లితండ్రులు ప్రశ్నిస్తే అక్రమ కేసులా..?
- పుస్తకాల దందాను వెంటనే ఆపేయాలి
- విద్యను వ్యాపారంగా మారుస్తున్న శ్రీ చైతన్య యాజమాన్యం
- తరగతిలో 40 మించి అధిక సంఖ్య
- ఎబివిపి పాత్లవత్ నవీన్ ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయం ముందు ఆందోళన

**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 02:** ఏబీవీపీ షాద్ నగర్ శాఖ ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టడం జరిగింది.శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్యప్రకాష్ మాట్లాడుతూ స్థానిక షాద్ నగర్ పట్టణంలో ఉన్నటువంటి కార్పొరేట్ శ్రీ చైతన్య పాఠశాలలో మౌలిక వసతులు సదుపాయాలు కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తే పాఠశాల యాజమాన్యం ఆ యొక్క తల్లిదండ్రుల పైన అక్రమ కేసులు పెట్టడం దీని తీవ్రంగా ఏబీవీపీ ఖండిస్తా ఉంది. అధిక ఫీజులు మరియు ప్రైవేట్ పుస్తకాలు అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రుల పైన భారం మోపుతుంది. షాద్ నగర్ పట్టణంలో ఉన్నటువంటి అనుమతి లేకుండా నడుస్తున్నటువంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి. ప్రైవేట్ పాఠశాలల్లో అమ్ముతున్నటువంటి పుస్తకాలను సీజ్ చేయాలని చెప్పి ఏబీవీపి హెచ్చరిస్తా ఉంది. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ చందు నగర కార్యదర్శి నవీన్ నాయక్,నవీన్,సాయి, మనోజ్, జేశ్వంత్, మహేష్,ముకేష్,కార్తీక్, ప్రశాంత్, చరణ్ పాల్గొన్నారు.





# కార్మికుల కుటుంబాలకు అధికారులు, పరిశ్రమల యాజమాన్యం భరోసా ఇవ్వాలి

- పరిశ్రమ యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకోవాలి
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



**తొలి అక్షరం/షాద్ నగర్,జులై 02:** పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో పేలుడు సంభవించి సుమారు 50 మందికి పైగా కార్మికులు మరణించడం తీవ్రంగా కలిచి వేసిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శవాలు గుర్తుపట్టలేని స్థితిలో మాంసపు ముద్దలుగా పడిన తీరు చూస్తుంటే ఆ పేలుడు ఎంత తీవ్రంగా ఉందో అర్థమవుతుంది. ఇలాంటి సంఘటనలే గత సంవత్సరం షాద్ నగర్ లో గ్లాస్ కంపెనీలో జరిగిన దుర్ఘటనలో అనేకమంది మరణించిన తర్వాత కూడా అధికారులు అన్ని కంపెనీలు తిరిగి తనిఖీ చేసి భద్రత ప్రమాణాలు సరిగా ఉన్నాయా లేదా అని ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు ఈ సందర్భంగా ఫ్యాక్టరీల యజమానులు, రెవెన్యూ అధికారులు ,పోలీసు అధికారులు ఫ్యాక్టరీల భద్రత అధికారులు సమిష్టిగా ఒక కార్యక్రమాన్ని రూపొందించి తక్షణమే షాద్ నగర్ నియోజకవర్గంలోని అన్ని పరిశ్రమలను తనిఖీ చేసి ప్రజలకు కార్మికుల కుటుంబాలకు భరోసా ఇవ్వవలసిన అవసరం ఉందని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే ప్రజల నుండి ప్రజా సంఘాల నుండి ప్రతిపక్ష పార్టీల నుండి తీవ్రమైన నిరసనలు పోరాటాలు తప్పవని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హెచ్చరించారు.

# 22వ వార్డు భగత్ సింగ్ కాలనీలో ఓపెన్ డ్రైనేజీ పనులకు నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు వినతి



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 02:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు భగత్ సింగ్ కాలనీలో ఓపెన్ డ్రైనేజీ కాలువ చిన్నగా ఉండడంతో మురుగు నీరు మోరీ పక్కన కాలనీలలో ఉన్న ఇండ్లలోకి చేరుతుం దని డ్రైనేజీ కెపాసిటీ పెంచేందుకు నిధులు కేటాయించాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ మురుగునీరు షాద్ నగర్ రామకృష్ణ టాకీస్, కటిక కేరి,పద్మావతి కాలనీ నుంచి వచ్చే మురుగునీరు అధికంగా ఉండడంతో డ్రైనేజీ కెపాసిటీ తక్కువగా ఉండటం భగత్ సింగ్ కాలనీలో ఉన్న డ్రైనేజీ ద్వారానే పోవడం జరుగుతుంది. కనుక వర్షాలు వచ్చినప్పుడు, డ్రైనేజీ ఫ్లోయింగ్ ఎక్కువ కావడం చుట్టుపక్కన ఉన్న ఇండ్లలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు . కనుక డ్రైనేజీ కెపాసిటీ పొడవు వెడల్పు మరియు మోరి పైకప్పు వేయుటకు నిధులు కేటాయించాలని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్‌కు 22వ వార్డు మాజీ కౌన్సిలర్ నడి కూడా సరిత యాదగిరి యాదవ్ వినతి పత్రం ను కాంగ్రెస్ సీనియర్ నాయకులు నడికుడ యాదగిరి యాదవ్ అందజేశారు. కాంగ్రెస్ నాయకులు పిప్పల వెంకటేష్ యాదవ్, రోమియో రమేష్, కింది భాయ్ మహేందర్, శ్రీనివాస్, నరసింహులు పాల్గొన్నారు.

# నూతన రహదారుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాలు

- చేపట్టిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి
- ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించడం నా బాధ్యత దొంతి మాధవరెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 2:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో పలు గ్రామాలకు రోడ్డు రవాణా వ్యవస్థ బలోపేతం చేయాలనే, దృఢ సంకల్పంతో నేడు నూతన రహదారులను ప్రారంభిస్తూ, నూతన రహదారులకు శంకుస్థాపన చేసిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి, నూతన రహదారులకు శంకుస్థాపన చేసిన వాటిలో– నెక్కొండ నుండి సంగెం రోడ్డు ( చంద్రగొండ క్రాస్ నుండి గొల్లపల్లి వరకు) రోడ్డు విస్తరణ పనులు పూర్తయినాయి, ప్రారంభోత్సవ కార్యక్రమం..జల్లి నుండి లింగగిరి రోడ్డు రోడ్డు విస్తరణ పనులు పూర్తయినాయి, ప్రారంభోత్సవ కార్యక్రమం.నెక్కొండ మండలం కేంద్రం బైపాస్ రోడ్డు నుండి సాయిరెడ్డిపల్లి( వయా పత్తిపాక) వరకు 4 కోట్ల 30 లక్షల వ్యయంతో నిర్మించనున్న, బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం.సూరిపెల్లి నుండి చిన్న కొర్పోల్ వరకు 2 కోట్ల వ్యయంతో బీటీ రోడ్డు పునరుద్ధరణ పనుల శంకుస్థాపన కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,పెండ్యం రామానంద్,నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,సూరిపెల్లి సొసైటీ చైర్మన్ గంట దామోదర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, కొల్లి వెంకటసుబ్బారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, బక్కి నరేష్, ఈదునూరు సాయికృష్ణ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడియా తిరుమల్,సోషల్ మీడియా కన్వినర్ రావుల తిరుపతి రెడ్డి, చల్లా పాపిరెడ్డి, మెరుగు విజయ్,ఇదునూరి దిలీప్, ఇదునూరి ప్రభాకర్, ఎన్ ఎస్ యు ఐ బోడ శ్రీకాంత్, ఓబీసీ సెల్ మండలఅధ్యక్షులు మాదాటి శ్రీనివాస్, సూరిపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు మందుల కవిరాజ్, పత్తిపాక గ్రామ పార్టీ అధ్యక్షులు ఉషిల్లపాటి రాజు,బొల్లెబోయిన సురేష్,లావుద్యా రమేష్, చిన్న కొర్పోల్ గ్రామ పార్టీ నాయకులు బొడ్డుపల్లి యాకయ్య, చింతల వేణుగోపాల్, గంగపురి చంద్రమౌళి గౌడ్, ఐలయ్య, కొయ్యడ రాజు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనంపల్లి పాల సంఘం చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండ దామోదర్ రెడ్డి ఎన్నిక



**తొలి అక్షరం/రామన్నపేట జూలై 2:** రామన్నపేట మండలం జనం పెల్లిపాల సంఘం చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండ దామోదర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనారు నూతన డైరెక్టర్లుగా మేడ బోయిన కృష్ణ యాదవ్, బండ పులేందర్ రెడ్డి ఏకీ గ్రంగా ఎన్నికయ్యారు నూతన చైర్మన్ గా ఎన్నికైన బండ దామోదర్ రెడ్డి నీ నూతన డైరెక్టర్ లను కాంగ్రెస్ పార్టీ నాయకులు డైరెక్టర్లు గోగు పద్మ వెంకటేశ్వర్లు యాదవ్, అక్కినపల్లి నాగేష్, బట్టు నరసింహ యాదవ్, గోగు మాధవి శ్రీశైలం యాదవ్, పోషబోయిన చిన్న నరసింహ యాదవ్, చొప్పరి మల్లేష్ యాదవ్, ఏరా బోయిన యాదయ్య యాదవ్ పాల సెంటర్ కార్యదర్శి పున్న ఉపేందర్ తదితరులు పాల్గొని అభినందించారు .

# జూదం ఆడుతున్న పలువురు అరెస్టు

**తొలి అక్షరం/పాపన్నపేట జులై 03:** ఏడుపాయల సమీపంలో జూదం ఆడుతున్న పలువురిని మంగళవారం రాత్రి అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల మేరకు... నాగ్సానిపల్లి శివారులో ఉన్న ప్రైవేటు సత్రాల్లో పలువురు జూదం ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ మేరకు జూదం ఆడుతున్న కొడిపల్లి, హత్నూర, చిలప్ చెడ్ మండలాలకు చెందిన 10 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.74,350 నగదు, 9 సెల్ ఫోన్లు, 2కార్లు, 5 బైక్ లు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.మండలంలో ఎక్కడైనా పేకాట ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.జూదం ఆడుతున్నట్లు గుర్తిస్తే వారి గురించి సమాచారం అందించాలని సూచించారు.

# మహిళపై అత్యాచారం

**తొలి అక్షరం/పాపన్నపేట జులై 02:** ఓ మహిళపై ఓ వ్యక్తి అత్యాచారం చేసిన ఘటన మండలంలో చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం...మెదక్ కు చెందిన ఓ మహిళకు(28)కు ఒక కూతురు ఉంది.కాగా కొన్నేళ్లుగా తన భర్తకు దూరంగా ఉంటుంది.కొన్ని రోజుల క్రితం సంగారెడ్డి జిల్లాలోని ఓ గ్రామంలో ఉంటున్న తన చెల్లెలి వద్దకు వెళ్లింది.మంగళవారం సాయంత్రం తిరిగి మెదక్ వచ్చేందుకు బయలు దేరగా ఆమె చెల్లెలి భర్త ఆమెను బైక్ పై ఎక్కించుకున్నాడు.మార్గమధ్యలో ఏడుపాయల అటవీ ప్రాంతంలోకి తీసుకువెళ్లి ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు.ఆమె అతని నుండి తప్పించుకుని అక్కడి నుండి ఇంటికి వెళ్ళిపోయి విషయాన్ని ఇంట్లో వారికి తెలిపింది.బాధితురాలి ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# 6న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి ఓపెన్ బాల బాలికల చదరంగం పోటీలు

**తొలి అక్షరం/మహబూబ్ నగర్ జిల్లా, జులై 02:** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా చదరంగ సమాఖ్య ఆధ్వర్యంలో ఎ ఆర్ చెస్ అకాడమీ, కృష్ణ నగర్, భగీరాధ కాలనీ లో ఈ నెల జులై 06 అదివారం నా మహబూబ్ నగర్ జిల్లా స్థాయి ఓపెన బాలికలు మరియు బాలుల చందరగా పోటీలు నిర్వహిస్తున్నట్లు టోర్నమెంట్ నిర్వాహకులు మహబూబ్ నగర్ జిల్లా చెస్ సంఘం కార్యదర్శి మంగ్యం, చీఫ్ ఆర్బిటర్ వానరసి జగన్, హేమంత్ బుధవారం ఒక ప్రకటనలో తెలపారు.పూర్తి వివరాలకు కింది నెంబర్లు సంప్రదించండి 7997473378,83101 57980, 9346843126

# నేతాజీ యువజన మండలి అధ్యక్షుడిగా దొంతరబోయిన మురళీ కృష్ణ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 02:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని నేతాజీ యువజన మండలి నూతన అధ్యక్షులుగా దొంతరబోయిన మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా యాస మహేందర్ రెడ్డి ఎన్నికైన సందర్భంగా వారిని సన్మానించిన బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ బొబ్బల ఇంద్రారెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి బండా సత్యనారాయణ, బిజెపి నాయకులు, యూత్ నాయకులు బండారు సాయి పాల్గొన్నారు.

# జిల్లా గొర్ల మేకల పెంపకం దారుల సంఘం ఉపాధ్యక్షులుగా జల్లి నరసింహులు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 02:** యాదాద్రి భువనగిరి జిల్లా గొర్ల మేకల పెంపకం దారుల సంఘం ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన జల్లి నరసింహులుని బుధవారం రోజు ఆలేరు కురుమ సంఘం ఆవరణలో కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గిడి శ్రీశైలం అధ్యక్షతన జల్లి నరసింహులుని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శ్రీశైలం మాట్లాడుతూ గొర్ల మేకల పెంపకం దారుల సంఘాన్ని ఎప్పటికప్పుడు బలోపేతం చేస్తూ గొర్ల కాపరులకు వచ్చు సమస్యలపై నిరంతరం పోరడాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఆలేరు కురుమ సంఘం నాయకులు పత్తి వెంకటేష్, జూకంటి ఉప్పలయ్య, కొన్నే మల్లేష్, బుడిగె సిద్ధులు, ఎగ్గిడి అబ్బులు, ఎమ్మె భాస్కర్, పేర బోయిన కృష్ణ యాదవ్, నంద ఐలయ్య, పాశం జంపయ్య, చిమ్మి భాను ప్రసాద్, చిన్నం శంకర్, గుండె నరసయ్య మరియు కురుమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## మంత్రి అడ్లూరిని కలిసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 02:** తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ని కలిసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెసు పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్.వీరివెంటా కాంగ్రెసు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కూరెళ్ల కాంగ్రెసు పార్టీ నాయకులు నార్కట్పల్లి రవి బిఆర్ఎస్ పార్టీలో చేరిక



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 02:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగడి మహేందర్ రెడ్డి నివాసంలో బిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు భాష బోయిన ఉప్పలయ్య యాదవ్ ఆధ్వర్యంలో కూరెళ్ళ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నార్కట్పల్లి రవి బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

## ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించిన యాదాద్రి జిల్లా కలెక్టర్



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 2:** రామన్నపేట మండలం ఉత్తటూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పరిశీలించినారు ఈ కార్యక్రమంలో రామన్నపేట ఎంపీడీవో యాకూబ్ నాయక్ఎమ్మార్వో లాల్ బహదూర్ ఎంపీ ఓ ఏఈ గాలయ్య పంచాయతీ సెక్రెటరీ ఉపేందర్లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## బాల్యం చంద్రయ్యకి 75వేల ఎల్ఓసీ అందచేత

**- అందించిన మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 02:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీలో 11వ వార్డుకు చెందిన బాల్యం చంద్రయ్యకి అత్యవసర కాలు చికిత్స నిమిత్తం ప్రియతమ నాయకులు మునుగోడు ముద్దుబిడ్డ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో బుధవారం రోజు మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య 75000 వేల రూపాయల ఎల్ఓసిని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండు మల్లయ్య, మెగుదాల రమేష్ గౌడ్, 11వ వార్డ్ అధ్యక్షులు గోష్క వినయ్, గుర్రం పాండురంగం, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరు లక్ష్మణ్ని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**తొలి అక్షరం/రామన్నపేట జులై 2:** యాదాద్రి జిల్లా పర్యటనలో భాగంగా రామన్నపేట మండల కేంద్రంలో మంత్రి అడ్లూరు లక్ష్మణ్నీపట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్ ఆధ్వర్యంలో రామన్నపేట మండల కేంద్రంలో ఘన స్వాగతం పలకడం జరిగింది ఈరోజు యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి గారి దర్శనం ముగించుకొని ఉమ్మడి నల్లగొండ జిల్లా సమీక్ష సమావేశానికి వెళుతున్న సందర్భంలో రామన్నపేట పట్టణ కేంద్రంలో మొట్టమొదటిసారిగా విచ్చేసిన మంత్రిని మండల నాయకులు అందరూ ఘన స్వాగతం పలికి శాల్వలతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్ జింకల ప్రభాకర్ గోదాస్ పృథ్వీరాజ్ ఎంపీటీసీలు వనం వర్షిని చంద్రశేఖర్ ఎండి రెహమాన్ ఎండి నాసర్ జిల్లా వెంకటేష్ సాల్వేర్ లింగం కోట సుధాకర్ గురజాల అంజిరెడ్డి ఎండి బషీర్ భాగ్ గొలుసుల ప్రసాద్ కొమ్ము శేఖర్ ఎండి కరీముద్దీన్ గురుకుశివ లంకల ప్రవీణ్ ఎండి రిజ్వాన్ బొడ్డు సురేందర్ గోదాసు శ్రీమన్నారాయణ కేశవదాస్ వెంకటేష్ కొత్తపెల్లి అబ్రహం కుమార్ లవణం సాయి రాపోలు ఉపేందర్ కక్కిరేణి రవీందర్ ఎండి జానీ సైదాచారి పూరి శేఖర్ బాబు రమేష్ లింగస్వామి ఎల్లయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన పిఎసిఎస్ డైరెక్టర్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 02:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల పిఎసిఎస్ డైరెక్టర్ మల్లెల రామచందర్ సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రజా పాలనకు ఆకర్షితులై బుధవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరసరపు యాదగిరి గౌడ్, ఆత్మకూరు(ఎం),మోటాకొండూర్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, గంగాపురం మల్లేశం,పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు గౌడ్, తాజామాజీ రాష్ట్ర సర్పంచ్ల ఫోరం ప్రధాన కార్యదర్శి బీర్ల శంకర్, తాజామాజీ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు జన్నాయికోడె నగేష్,పిఎసిఎస్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి,మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య, జిల్లా నాయకులు తండ శ్రీశైలం గౌడ్, భాషబోయిన పాపయ్య యాదవ్,పరకాల అంజయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిత్తర్ల అనిల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలకు రోడ్డు రవాణా వ్యవస్థను బలోపేతం చేయడమే ధృఢ సంకల్పం

- నర్సంపేట శాసనసభ సభ్యులు దొంతి మాధవరెడ్డి
- టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి






**తొలి అక్షరం/నెక్కొండ జులై 2:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు వీటి రోడ్లు మంజూరు కార్యక్రమంలో సూరిపల్లి నుండి చిన్నకోర్పోల్ కు రోడ్డు విస్తరణ శంకుస్థాపన కు హాజరైన నర్సంపేట శాసనసభ సభ్యులు అభివృద్ధి ప్రదాత, దొంతి మాధవ రెడ్డి , నెక్కొండ మండలం చిన్న కోర్పుల్ గ్రామానికి నూతనంగా మంజూరు అయినటువంటి సూరిపల్లి నుండి చిన్న కొర్పోల్ లు గ్రామానికి బీటీ రోడ్డు కు శంకుస్థాపన చేయడం జరిగింది. నర్సంపేట శాసనసభ్యులు మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో ప్రతి గ్రామ పంచాయతీకి రోడ్డు సౌకర్యం కల్పించుట, కాంగ్రెస్ పార్టీ యొక్క లక్ష్యం అని అదేవిధంగా చిన్న కొర్పోల్ నుండి ఇతర తాండాలకు కూడా బీటీ రోడ్డు మంజూరు చేయిస్తానని, మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి, పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నర్సంపేట కోర్టు ఏజీపీ శివ, సూరిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదాటి శ్రీనివాస్, చిన్న కొర్పోల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల వేణుగోపాల్, కొయ్యడ రాజు, బత్తిని ఎల్లయ్య,గంగపురి చంద్రమౌళి, కొయ్యడ ఐలయ్య, ఆత్మకూరు శ్రీనివాస్ మాజీ ఉపసర్పంచ్ , పులి రంజిత్, ఆత్మకూరు సారంగపాణి, బొడ్డుపల్లి యాకయ్య, ఆత్మకూరు సతీష్, కాసాని అశోక్, తొగరు ఆగమల్లు , గంగపురి శ్రీను, కునుసోతు శీను, భూక్య హరిలాల్,అన్నెబోయిన పెద్ద రాజు, తొగరు రాజు, కొయ్యడ శ్రీనివాస్, లింగాల మల్లయ్య, రాంబాబు, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ క్లబ్ సభ్యులు మహిళా సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మలబార్ గోల్డ్ పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వ మద్దతును ఉపసంహరించుకోవాలి...

- స్వర్ణకార వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలి...
- జిల్లా స్వర్ణకార సంఘం ఉపాధ్యక్షుడు కన్నెకంటి వెంకటేశ్వరాచారి



**తొలి అక్షరం/రామన్నపేట జులై 2:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలో మలబార్ గోల్డ్ కార్పొరేట్ సంస్థ సుమారు రూ”700 కోట్ల పెట్టుబడితో ప్రారంభించనున్న కర్మాగారం రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించబోతుండడాన్ని జిల్లా స్వర్ణకార సంఘం తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చేతి వృత్తులకు చేయూతను అందించవలసిన ప్రభుత్వాలు కార్పొరేట్ వ్యవస్థకు వెన్నుదన్నుగా ఉంటూ తరతరాలుగా కులవృత్తులను నమ్ముకున్న స్వర్ణకారుల బ్రతుకులను చిన్నాభిన్నం చేసే ఇలాంటి నిర్ణయాల వల్ల మా స్వర్ణకార వృత్తిదారులు ఇంకా పనులు కోల్పోయే అవకాశం ఉన్నదని పేర్కొన్నారు. ఓవైపు కార్పొరేట్ జ్యువెలరీ షాపుల మూలంగా వృత్తులు కోల్పోయి మా స్వర్ణకారులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, ఓవైపు పెరుగుతున్న బంగారం ధరల మూలంగా పనులు లేక ఇప్పటికే అనేకమంది స్వర్ణకారులు ఆత్మహత్యలు చేసుకుంటున్న తరుణంలో ప్రభుత్వం చేపడుతున్న ఇలాంటి చర్యలను మేము తీవ్రంగా ఖండిస్తూ ఇప్పటికైనా ప్రభుత్వం కార్పొరేట్ జ్యువెలరీ వ్యవస్థకు అందించదలచుకున్న మద్దతును ఉపసంహరించుకొని స్వర్ణకార వృత్తిదారులకు మద్దతు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ సమావేశంలో నాయకులు శ్రీరామోజు నరసింహాచారి,చోల్లేటి చంద్రశేఖర్ చారి మారోజు రాఘవాచారి శుభకోటి శశి కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

## కేహెచ్ఛ్ఆర్ ఫౌండేషన్ తరపున మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 02:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం ఖప్రాయపల్లి గ్రామం మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందిన గూండా వీరమ్మ కుటుంబాన్ని బిఆరెస్ పార్టీ గ్రామశాఖ పరామర్శించి ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆశీస్సులతో కేహెచ్ఛ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో 5000/-రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆరెస్ గ్రామశాఖ అధ్యక్షులు కొంగరి మైసయ్య, బీయారెస్వి జిల్లా కో ఆర్డినేటర్ దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి,జిల్లా నాయకులు కాంభోజు భానుప్రకాష్, నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి నూనెముంతల విజయ్ కుమార్,జిల్లాల శ్రీను, ఆకిరెడ్డి శ్రవణ్,పోరెండ్ల శెట్టయ్య, కోట ఉపేందర్, దేవినేని శంకరయ్య, అన్వార్, మారోజు రాములు, పర్నె ప్రభాకర్ రెడ్డి, గూండా సోమయ్య, గదాగాని మధు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ని కలిసిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ బృందం





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 02:** యాదాద్రి భువనగిరి జిల్లాకు మొట్టమొదటి సారి విచ్చేసిన జిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖామాత్యులు అడ్లూరి లక్ష్మణ్ని కలసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మార్పియస్ ఎంఎస్పి బృందం బుధవారం రోజు మంత్రి పదవి చేపట్టిన తర్వాత మొదటిసారిగా యాదాద్రి భువనగిరి జిల్లా పర్యటనలో భాగంగా ఆలేరు నియోజకవర్గం యాదగిరి గుట్ట మండలం సైదాపురం గ్రామానికి విచ్చేసిన ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ని మరియు ప్రభుత్వ విప్ స్థానిక ఆలేరు నియోజకవర్గం శాసనసభ్యులు బీర్ల ఐలయ్యలను కలిసి దుషాలువతో శు భాకాంక్షలు తెలియజేసిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి బృందం. ప్రజా అభిమానం చూరగొని మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి బిర్రు మహేందర్ మాదిగ,ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ,భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ మాదిగ,ఎంఎస్పి జిల్లా నాయకులు బూడిద జానీ మాదిగ,ఎంఎస్పి మండల అధ్యక్షులు ప్రేమ్ కుమార్ మాదిగ తదితరులు పాల్గొని పుష్పగుచ్ఛమిచ్చి శాలువాలతో సన్మానించడం జరిగింది.


## మంత్రి అట్లూరిని కలిసిన టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ పులిగిల్ల బాలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 02:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలోనీ యాదగిరి శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకోవడానికి ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుటుంబ సమేతంగా రావడం జరిగింది. ఈ సందర్భంగా టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ మరియు ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ పులిగిల్ల బాలయ్య మంత్రిని శాలువాలతో సత్కరించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ కొరకు కృషి చేసినందుకు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ పులిగిల్ల బాలయ్య విన్నవించడం జరిగింది. వర్గీకరణ ఫలాలు పొందేందుకు గ్రామ స్థాయిలో కమిటీల ద్వారా కాంగ్రెస్ పార్టీ అధినేత భావి ప్రధాని రాహుల్ గాంధీకి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అసెంబ్లీలో బిల్లు మద్దతు తెలిపిన ఎమ్మెల్యే లందరికీ కృతజ్ఞతలు మరియు చైతన్య కార్యక్రమం జేఏసీ తరపున మంత్రికి పులిగిల్ల బాలయ్య వివరించడం జరిగింది. ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమం శాఖ మాత్యులు సానుకూలంగా స్పందించడం జరిగింది.

## వివాహ వేడుకకు హాజరైన గులాం అహ్మద్ హుస్సేన్..

**తొలి అక్షరం/కరీంనగర్ జూలై 2:** హుదా హైస్కూల్ కరీంనగర్ అకాడమిక్ అడ్వైజర్ అబ్దుల్ రఖీబ్ హామేద్ లతీఫి పెద్ద కుమారుడు మహమ్మద్ అబూబకర్ అనస్ వివాహా రిసెప్షన్, హెరిటేజ్ ప్యాలెస్ అత్తాపూర్ హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు ఎంఐఎం పార్టీ కరీం నగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, జమాతే ఇస్లామీ హింద్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జనాబ్ ఖాలీద్ ముబశ్శిర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సాజిద్ ఖాన్, కరీంనగర్ జమాతే ఇస్లామీ హింద్ జిల్లా అధ్యక్షుడు సోహెబ్ అహ్మద్ ఖాన్, జర్నలిస్ట్ నిసార్ అహ్మద్, హుదా స్కూల్ సెక్రటరీ అబ్దుల్ రబ్ ముజాహిద్ లతీఫి, ఉపాధ్యక్షుడు ఖాలీద్ లతీఫి, నయిమ్, ఆయాజ్ తదితరులు హాజరై వరుడికి శుభాకాంక్షలు తెలిపారు.




# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

● యాదగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ , ప్రభుత్వం బీర్ల అయిలయ్య

● సైదాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడి గృహప్రవేశంలో పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ , ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

● ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇల్లు యజమానికి యాట (పొట్టేలు)ను బహుమతిగా ఇచ్చిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 02:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని యాదగిరి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని బుధవారం తెలంగాణ రాష్ట్ర ఎస్సి, ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖ, ఉమ్మడి నల్లగొండ ఇంచార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యలు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.మంత్రికి జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు, అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు,ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. దర్శనానంతరం వేద పండితులు వేదాశీర్వచనం చేశారు.స్వామి వారి చిత్ర పటం,లడ్డు ప్రసాదాన్ని ఆలయ ఈఓ వెంకట్రావు అందజేశారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడి గృహ ప్రవేశం అనంతరం యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడు ఎగ్గిడి స్వప్న బాల మల్లేశ్ యొక్క గృహ ప్రవేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎస్సి, ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖ, ఉమ్మడి నల్లగొండ ఇంచార్జి మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య రిబ్బన్ కట్ చేసి గృహ ప్రవేశం చేశారు. ఆ తర్వాత ఆ ఇంట్లో పాలు పొంగించి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అందజేసిన పట్టువస్త్రాలను ఆ కుటుంబానికి ఇచ్చారు. కుటుంబ యజమానికి యాట(పొట్టేలు)ను అందజేత. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ సమయంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఇచ్చిన మాట ప్రకారం గ్రామంలో మొట్ట మొదటిగా ఇల్లు పూర్తి చేస్తే ఒక యాటను బహుమతిగా ఇస్తా అని చెప్పిన ప్రకారం యాటను కుటుంబానికి అందజేసారు. సైదాపూర్ వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ గ్రామంలోనీ శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో ఎస్సి ఎస్టీ మైనార్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ , ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# హెూటల్ రంగంలో యువత ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలి

● శ్రీ రాఘవేంద్ర హెూటల్ ప్రారంభంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఆవేష్ చిస్తీ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 02:** యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ప్రవేట్ రంగంలోని చిరు వ్యాపారాలతో పాటు హెూటల్ పరిశ్రమంలో ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆవేశ చిస్తీ అన్నారు. బుధవారం హెూటల్ పరిశ్రమలో అపార అనుభవం కలిగిన యువకుడు శెట్టి శ్రీనివాస్ తన రెండో బ్రాంచ్ ను జిల్లా కేంద్రంలో ఏసీ రెస్టారెంట్ నూతన శ్రీ రాఘవేంద్ర హెూటల్ ను గ్రంథాలయ చైర్మన్ అవేష్ చిస్తి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, వివేరా హెూటల్స్ యజమాని సద్ది వెంక రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ప్రజలకు అనుగుణంగా అన్ని వసతులు కలిగిన ఏసీ రెస్టారెంట్ హెూటల్ అందుబాటులోకి రావడం అభినందనీయమని అన్నారు. వినియోగదారులకు మంచి రుచికరమైన భోజనాలు, టిఫిన్స్ సూచి శుభ్రమైన వాటిని కస్టమర్లకు అందుబాటు ధరలలో కస్టమర్లకు అందించి హెూటల్ కు గుర్తింపు తెవాలని అన్నారు. రిసార్ట్స్, హెూటల్ పరిశ్రమలో పెట్టుబడులు భవిష్యత్తుకు ఆర్థిక రంగంతో పాటు ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని అన్నారు. నిరుద్యోగ యువత చిరు పరిశ్రమలో హెూటల్ రంగంలో పెట్టుబడులు పెట్టి ఉపాధి పొందుతూ పదిమందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని కోరారు. భువనగిరి పట్టణంలో ఇలాంటి పెద్ద పెద్ద హెూటల్స్ రావడం చాల సంతోషంగా ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెూటల్ యజమాని శ్రీనివాస్ శెట్టి ,సుభాష్ శెట్టి, అశోక్ శెట్టి, సంపత్ రెడ్డి, రాఘవేంద్ర శెట్టి, గండేశ్వర్ మాయ దశరథ్, చందా మహేందర్, జగన్, ఇమ్రాన్, మెరుగు మధు, బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# కాల్వపల్లి కాంగ్రెసు పార్టీ గ్రామ శాఖ ఎన్నిక



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 02:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సింగారం గ్రామ పంచాయతీ మధిర కాల్వపల్లి గ్రామంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సూచనలను అనుసరించి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షుడుగా సుదగాని సత్యనారయణ, ఉపాధ్యక్షులుగా తుమ్మల నరేందర్ రెడ్డి,పల్సం మల్లేష్ గౌడ్,ప్రధాన కార్యదర్శిగా పల్సం కిష్టయ్య, కార్యదర్శులుగా భీమగాని రాములు,పసునూరి సోములు,ఆవుల యాదగిరి, కోశాధికారిగా బొక్క మధు, యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ: అధ్యక్షుడుగా పెండ్లి నవీన్,ఉపాధ్యాక్షులుగా భీమగాని నరేష్, పల్సం రవికిరణ్, ప్రధాన కార్యదర్శిగా దంతూరి భాస్కర్,కార్యదర్శులుగా భీమగాని వెంకటేష్, బొక్క మల్లారెడ్డి,ఆవుల నరేష్,మరిపెల్లి వినయ్, కోశాధికారిగా ఆవుల మధు,ఎన్ఎస్యూఐ గ్రామ కమిటీ: అధ్యక్షుడుగా మరిపెల్లి రాము,ఉపాధ్యక్షులుగా పెండ్లి వేణు, మరిపెల్లి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా పల్సం అనిల్కోశాధికారిగా ఆవుల మహేష్ లను ఎన్నుకున్నారు.

# పెండింగ్‌లో ఉన్న 7200 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 02:** తెలంగాణ రాష్ట వ్యాప్తంగా ఉన్న పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని జూలై 2,3,4 తేదీలలో డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ కళాశాల బంద్ జరుపుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కొలనుపాకలో పి.డి.ఎస్.యూ. ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేశారు. పి.డి.ఎస్.యూ. రాష్ట కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా డిగ్రీ కాలేజీల బంద్ అనంతరం పి.డి.ఎస్.యూ. పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్, జిల్లా అధ్యక్షులు మామిడాల ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 7200 కోట్ల స్కాలర్షిప్ ఫీజు ఎంబర్స్మెంట్స్ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఫీజు రియంబర్స్మెంట్ రాక పేద విద్యార్థులు విద్యకు దూరమైపోతున్నారని అంతేగాక డిగ్రీ, పీజీ చదువుకున్న విద్యార్థులు పైతరగతికి వెళ్లాలంటే ఇటు ప్రభుత్వ యజమాన్యం అటు ప్రైవేటు యజమాన్యం విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఫీజు మొత్తం కట్టించుకుని ఇస్తున్నారని ఇందువల్ల ఫీజు కట్టలేని పేద విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని రాను రాను ప్రభుత్వాలు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేయాలని చూస్తున్నాయని అందులోని భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం అటు కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలను ప్రభుత్వ విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించే విధంగా పాలన కొనసాగిస్తుందని పేద విద్యార్థులకు విద్యను దూరం చేయాలని లక్ష్యంతో పాలకవర్గాలు ఈరోజు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడం లేదని తక్షణమే స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మధు, మహేష్, మామిడాల మధు, కోలా క్రాంతి, గడ్డం కార్తీక్, ఉదయ్, భాను చందర్, పాకాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నియోజకవర్గ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 02:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో జూలై ఐదవ తేదీన తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే బిఆర్ఎస్ నియోజకవర్గం సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని కొలనుపాకలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉదయం ఐదు గంటలకు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు యాదగిరిగుట్టపై గిరి ప్రదక్షిణలో పాల్గొననున్నందున బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశానికి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డిలు హాజరవుతున్నందున ఆలేరు మండలంలోని ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, వివిధ విభాగాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల సెక్రెటరీ జనరల్ రచ్చ రామ్ నరసయ్య, సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు బక్క రాంప్రసాద్, మాజీ సర్పంచ్ కోటగిరి పాండారి, మాజీ వైస్ ఎంపీపీ కోరుకోప్పుల కిష్టయ్య, నాయకులు సముద్రాల కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిచే నేరేడు మొక్కను నాటించిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 2:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పరిధిలోని పనికిర చంద్రుగొండ క్రాస్ రోడ్ వద్ద నర్సంపేట నియోజకవర్గం శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి వారిచే భవిష్యత్తు తరాలకు ప్రజలకు పక్షులకు గాలి నీడ ఫలములు అందించడానికి గుండ్రపల్లి గ్రామ వాస్తవ్యులు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య నేరేడు పండ్ల మొక్క ను నాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, నర్సంపేట కోర్టు ఏజీపి అడ్వకేట్ బండి శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, కొల్లి వెంకటసుబ్బారెడ్డి,మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, బక్కి నరేష్ ఈదునూరి సాయి కృష్ణ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడియా తిరుమల్, సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతిరెడ్డి,చల్లా పాపిరెడ్డి,నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దశదిన కార్యక్రమంలో నల్గొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి



**తొలి అక్షరం/రామన్నపేట (నల్గొండ) జులై 2:**తిప్పర్తి మండలం మామిడాల గ్రామానికి చెందిన BRS పార్టీ సీనియర్ నాయకులు..అనుముల పురి నవీన్ ... మాతృమూర్తి అనుములపూరీ పిచ్చమ్మ మరణించడం తో.. నేడు దశ దిన కర్మ సందర్భంగా.. వారి చిత్రపటానికి నివాళులర్పించి.. కుటుంబ సభ్యులను పరామర్శించారు.తిప్పర్తి మండల పార్టీ అధ్యక్షులు పల్ రెడ్డి రవీందర్ రెడ్డి,నల్గొండ పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, కందుల లక్ష్మయ్య, ఉట్కూరు సందీప్ రెడ్డి, ఊరుకొండ యాదగిరి రెడ్డి, ఇస్తారి,స్థానిక నాయకులు,గ్రామశాఖ అధ్యక్షులు బొల్లెద్దు శరత్ బాబు, చెన్నకేశవులు,సురేష్, అనిల్, పాల్గొన్నారు.

# నిమ్మ శేఖర్ రెడ్డి మాతృమూర్తి మృతదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 02:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం సర్వేపల్లి గ్రామానికి చెందిన నిమ్మ శేఖర్ రెడ్డి మాతృమూర్తి మరణించగా వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు తాజామాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు మండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్.టి.ఐ కమీషనర్‌ను సన్మానించిన లయన్ చెన్న కిష్టయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 02:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో ఆర్.టి.ఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డిని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య బుధవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోరెడ్డి అయోధ్య రెడ్డి గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయిలో ఉన్నత పదవి వరకు వెళ్లడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి పాల్గొన్నారు.

# మిత్రురాలి కుటుంబానికి ఆర్థిక చేయూత



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 02:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996-97 సంవత్సరంలో పదవతరగతి చదివిన విద్యార్థి గజరాజు నిర్మల ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో తోటి పూర్వ విద్యార్థి మిత్రులంతా కలిసి వారి కుటుంబానికి ఆర్థిక చేయుత అందిచ టానికిగాను సహాయంగా నిర్మల కూతురు పేరు మీద 60,000 వేలను ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేసి వారి కుటుంబానికి అండగా నిలిచారు. ఇక ముందు కూడా వారి కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటామని మనో ధైర్యాన్ని కల్పించారు.

# బస్టాండ్ ఆవరణలో మహిళా బ్యాగ్ చోరీ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 02:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్ అవరణలో మహిళా బ్యాగ్ చోరీ చేసిన దొంగను పట్టుకొనిదేహశుద్ధిచేసి పోలీసులకు అప్పగించిన ప్రయాణికులు.

# స్ఫూర్తి ప్రదాత పట్టాభిరామ్

**తొలి అక్షరం/ప్రొద్దుటూరు జులై 02:-** ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, ఇంద్రజాలకుడు, రచయిత బహుముఖ ప్రజ్ఞశాలి డాక్టర్ బీవీ. పట్టాభిరామ్ ఎందరి కో స్ఫూర్తి ప్రదాత అని కడప జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. పట్టాభిరామ్ ఎన్నో ప్రదర్శన ద్వారా విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసానికి పాటుపడాలని అనేక పుస్తకాలు రచించి విద్యార్థుల మన వికాసానికి తోడ్పడ్డారని, కష్టపడి కాదు ఇష్టపడి చదవడం అలవర్చుకోవాలని విద్యార్థులకు బోధించాలని అన్నారు . తన మ్యాజిక్ ద్వారా మూఢనమ్మకాలు నిర్మించడానికి తోడ్పడ్డారు.

## పేద రైతు కూలీల ఇల్లు గోడ కూలింది... తృటిలో తప్పిన ప్రమాదం



**తొలిఅక్షరం/నెక్కొండ జూలై 2:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని గత రెండు రోజులుగా కురుస్తున్న, ముసురు తో పనికర గ్రామంలో ఒగ్గుల లక్ష్మీనారాయణ–స్వర్ణలత, దంపతులు ఇరువురు కూలి పని లేక ఇంటి దగ్గరే పనిచేస్తున్న, సందర్భంలో సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో ఒక్కసారిగా ఇంటి గోడా కూలింది,తృటిలో ప్రాణాపాయం తప్పిపోయింది .దీంతో ఆ ఇద్దరు దంపతులకు విలపించారు. నిరుపేద వ్యవసాయ కూలీలైన స్వర్ణలత–లక్ష్మీనారాయణ లను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నారు.


## పరిసరాల పరిశుభ్రత పాటించాలి: డాక్టర్ మౌనిక



**తొలి అక్షరం/మహబూబాబాద్ 02 జులై:** అర్బన్ హెల్త్ సెంటర్ ను సందర్శించిన డాక్టర్ మౌనిక మాట్లాడుతూ ఈ సీజన్లో వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగినది. రిజిష్టర్స్, రికార్డ్స్ పరిశీలించి రోజు వచ్చే ప్రజలను పరీక్షించి మందులను అందజే యాలని ఆమె అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని తెలపడం జరిగింది. తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీ లో నిర్వహించిన మెడికల్ క్యాంపు పరిశీలించి వంద మందిని పరీక్షించి ఆరుగురికి తలనొప్పి వంటి నొప్పులు, జనరల్ పేన్స్ ఉన్నవారికి ఉచితంగా మందులను అందజేయడం జరిగినది. వ్యక్తిగత శుభ్రత పాటించాలని కోరడం జరిగింది. వంటగది ఉండే గదులను, మలమూత్రశాలలను పరిశీలించి శుభ్రంగా ఉంచాలని కళాశాల యాజమాన్యానికి సూచించారు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బిందు మాధవి, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్స్ కేఎల్ఎన్ స్వామి, తోట శ్రీనివాస్, సూపర్వైజర్ పుష్ప లీల, స్టాఫ్ నర్స్ అనూష, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, పాక రాజేందర్, ఏఎన్ఎం పద్మావతి, ఆశాలు, సిబ్బంది, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

## రసాయన పరిశ్రమల్లో చనిపోయిన కుటుంబాలను ఆదుకోవాలి

**- సిగాచి రసాయన పరిశ్రమ ప్రమాదంలో మరణించిన కుటుంబాలను ఆదుకోవాలని తెలంగాణ గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ కిషన్ నాయక్ డిమాండ్...**



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూలై 2:** సంగారెడ్డి జిల్లా పాశమైలారంలో రసాయన పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో మరణించిన కుటుంబాలను ఆదుకోవాలని ఒక్కొక్క కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా నష్టపరిహారం ఇచ్చి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ భద్రత కల్పించాలి. నిరుపేద శ్రామికులే.గాయాలైన వారికి నాణ్యమైన వైద్య పరీక్షలు జరిపించి వారికి 50 లక్షల చొప్పున ఇవ్వాలని డిమాండ్. విషాదకరమైన దుర్ఘటనకు యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి వల్ల ఈ విషాదం జరిగినది. ముందు జాగ్రత్త ఉంటే ఇలాంటి ఘటనలు జరగకపోయేది. యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి. ఈ దుర్ఘటనలో మరణించిన కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాం.

# వంటశాల లేని మోడల్ స్కూల్...

- **తడిసిన కట్టెలతో బడి పిల్లలకు భోజనం ఎలా వండాలి**
- **అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోని వైనం**
- **మోడల్ స్కూల్లో 14 సంవత్సరాల నుండి వంట గదిలేక ఇబ్బందులు**
- **తక్షణమే వంటగది నిర్మించాలి**
- **పలు సంఘాల నాయకులు డిమాండ్**





**తొలి అక్షరం/నరసింహుల పేట జూలై 02:** మండల కేంద్రమైన నరసింహుల పేట ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మోడల్ స్కూల్ను మంజూరు చేసింది. అన్ని సౌకర్యాలున్న వంటశాలలు లేకపోవడంతో మధ్యాహ్న భోజనం వండేందుకు వంట నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పది సంవత్సరాల కింద ఏపీ మోడల్ పాఠశాలలు మంజూరయ్యాయి. అందులో భాగంగానే నరసింహుల పేట మండలానికి సంబంధించి వెనుకబడిన ప్రాంతమై మండల కేంద్రంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతంలో పేద విద్యార్థులు అధికంగా ఉండడం ప్రయివేట్ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం చదివే స్థోమత లేకపోవడంతో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మోడల్ స్కూల్ ను ఏర్పాటు చేసింది. దాదాపు కోట్ల రూపాయలతో పాఠశాల నిర్మాణం చేపట్టారు. కొద్ది రోజుల కిందటే బాలికల వసతి గృహం కూడా ఏర్పాటు చేశారు. అన్నీఉన్నా వంటశాల మాత్రం ఏర్పాటు చేయకపోవడంతో ఏజెన్సీ నిర్వాహకులు ఆరుబయట వంట చేసి పిల్లలకు మధ్యాహ్న భోజనం పెడుతున్నారు.పాఠశాల ఏర్పాటు చేసినప్పటి నుంచి అధికారులు వంటగది ఏర్పాటు చేయడంలో కాలయాపన చేస్తున్నారు. ఇందుకు రాజకీయ సమస్యలు ఏమైనా ఉన్నాయా అనేది సందిగ్ధంగా మారింది. చిన్న గాలి వచ్చినా, వర్షం వచ్చినా వంట ఏజెన్సీల పరిస్థితి చెప్పనక్కర్లేదు. వంటచేసే సమయంలో గాలికి చెత్తాచెదారం పదార్థాలపై పడుతున్నాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఇటీవల ప్రభుత్వం ప్రహారి గోడ నిర్మాణం కూడా చేపట్టింది. పాఠశాలలో చాలా మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఇంత పెద్ద పాఠశాలకు వంటశాల నిర్మాణం చేపట్టకపోవడం ఏమిటని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పాఠశాలలో చక్కటి విద్యను బోధించే ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ వంటశాల నిర్మాణానికి ఎన్నో నివేదికనులు ప్రభుత్వానికి అందజేశారు. జాప్యం అవ్వడంలో కారణాలు తెలియని పరిస్థితి. ఇప్పటికైనా అధికారులు స్పందించి వంటశాల నిర్మాణం చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.**గత 14 సంవత్సరముల నుంచి ఇదే గోస: నిర్వాహకురాలు జ్యోతి. సువార్త. ఉపేంద్ర.**గత 14సంవత్సరాల నుంచి మోడల్ స్కూల్లో విద్యార్థులకు ఆరుబయట చెట్ల కింద వంట చేసి భోజనం పెడుతున్నామని తెలిపారు. ఎండకు ఎండుతూ వానకు నానుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. పాఠశాలకు వచ్చిన ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులకు మా గోస చెప్పుకున్న ఎవరూ పట్టించుకోవడం లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి వంటగది నిర్మాణం చేపట్టాలని వేడుకుంటున్నాం.

# ప్రగతిశీల విద్యార్థి ఉద్యమ నాయకుడు కోలాశంకర్

- **మామిడాల భిక్షపతి,బేజాడి కుమార్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 02:** ఉమ్మడి నల్గొండ జిల్లాలో విద్యార్థులను ఏకం చేసి ప్రగతిశీల బాటలో నడిపిన విద్యార్థి నాయకుడు కోల శంకర్ అని అఖిల రైతు కూలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి, ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ లు అన్నారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు రాష్ట్ర కమిటీ సభ్యులు ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకులు కోలా శంకర్ 35వ వర్ధంతి సభ ఆలేర్ పట్టణంలోని న్యూడెమోక్రసీ కార్యాలయంలో మరియు ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో జరిపారు. ఈ సందర్భంగా బిగిపిడికిలి జండాను పి.డి.ఎస్.యూ. జిల్లా అధ్యక్షుడు మామిడాల ప్రవీణ్ ఆవిష్కరించారు. అనంతరం భిక్షపతి, కుమారులు మాట్లాడుతూ చదువుకునే విద్యార్థి దశలోనే విద్యా వ్యవస్థలోని లోపాలను ప్రశ్నిస్తూ, విద్యార్థులని ఏకం చేసి ఎన్నో ఉద్యమాలు నడిపారని, కేవలం విద్యార్థి నాయకుడిగానే కాకుండా రైతు కూలీ సమస్యల మీద, కార్మికుల సమస్యల మీద, మహిళల సమస్యల మీద నిత్యం పోరాటాలు చేశాడని, కోలా శంకర్ చేస్తున్న పోరాటాలను చూసి ఓర్వలేని అరాచక శక్తులు అన్యాయంగా ఆయన్ని హత్య చేశారని, శంకరన్నని చంపినంత మాత్రాన ప్రజా ఉద్యమాలు ఆగిపోవనీ,ఆయన ఇచ్చిన స్ఫూర్తితో మరింతగా ఉద్యమాలని ముందుకు తీసుకెళ్తున్నామని, ఈ సమాజంలో దోపిడీ పీడన ఉన్నంత వరకు కోలశంకర్ లాంటి అమరవీరులు ఇచ్చిన చైతన్యంతో, ప్రజా ఉద్యమాలు, విద్యార్థి ఉద్యమాలు నిత్యం కొనసాగుతూనే ఉంటాయని, ఇవాళ దేశంలో అధికారంలో ఉన్న బిజెపి మతం పేరుతో మనుషుల్ని విభజిస్తూ పాలించి, ఇవాళ అడవుల్లోని ఆదివాసులని చంపడమే లక్ష్యంగా ఆపరేషన్ కగార్ జరుపుతుందని, అడవుల్లోని ఖనిజ సంపదను దోచుకునే కుట్రలో భాగంగానే ఈ ఎన్కౌంటర్లు కొనసాగిస్తుందని, దీన్ని ప్రజలు ప్రజాస్వామికవాదులు వ్యతిరేకించాలని, ఈ ఎన్కౌంటర్లకు వ్యతిరేకంగా ముందుకొచ్చి పోరాడాలని పిలుపునిచ్చారు. అదే విదంగా రాష్ట్రంలో ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క గ్యారెంటీని పూర్తిగా అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని, ముఖ్యంగా యువతరానికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని చెప్పి, ఎలాంటి నోటిఫికేషన్లు వేయకుండా వారి జీవితాలతో చెలగాటమాడుతుందని, ఇప్పటికైనా రేవంత్ రెడ్డి మేల్కొని ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని, లేనిపక్షంలో కేసీఆర్ కు పట్టిన గతే రేవంత్ రెడ్డికి పడుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పద్మశ్రీ సుదర్శన్, గడ్డం నాగరాజు, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య, పి.ఓ.డబ్ల్యూ. జిల్లా కార్యదర్శి ఆర్.సీత, బాల మల్లేష్, కొమురయ్య, మధు, తలారి వెంకటేష్, గోపాల్ రెడ్డి, శ్రీకాంత్, మారుజోడు సిద్దేశ్వర్, ఎలగందుల సిద్ధులు, గడ్డం కార్తీక్ ,శికిలం కుమారస్వామి, శికిలం వెంకటేష్,మహేష్, సుంచు రాములు, వంగాల నరసింహారెడ్డి, ఆర్. ఉదయ్, పైసా రాందాస్, క్రాంతి, భాను,వడ్లకొండ నాగ రాజు, చిరబోయిన బాలకృష్ణ, ఆకుల కృష్ణ, పాకాల నరేష్, అశోక్, సరిత తదితరులు పాల్గొన్నారు.

# 6న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సభను విజయవంతం చేయగలరు...

- **ఎమ్మెల్యే డా భూక్య మురళీ నాయక్, గడపగడపకు వెళ్ళండి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పథకాలు తెలియజేయండి**



**తొలి అక్షరం/కేసముద్రం జూలై 2:** మహబూబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో ఈనెల ఆరో తారీకు ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మండలంలోని అనేక కార్యక్రమాలను ప్రారంభోత్సవం చేసేందుకు రానై ఉండంగా మహబూబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ ఆధ్వర్యంలో స్థల పరిశీలన చేస్తూ కార్యక్రమాలు విజయవంతం చేసేందుకు కార్యకర్తలను సమన్వయ పరుస్తూ జరగబోయే కార్యక్రమానికి గ్రామాల లో కార్యకర్తల గురించి అనేక విషయాలు చర్చించినట్లు తెలిసింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ముఖ్యఅతిథిగా ప్రసంగించగా మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గణపతి ఫంక్షన్ హాల్ నందు ఈ సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి ఈనెల 06న మహబూబాబాద్ నియోజకవర్గంలో కాగా పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో పాటు మంత్రి సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి వస్తారని కావున ఈబహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు సూచించడం జరిగింది.రానున్న ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా నాయకులందరూ కలిసికట్టుగా పని చేయాలిబి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ సంక్షేమ పథకాలను అమలు చేస్త లేదంటూ దుష్ప్రచారం చేస్తున్నారనీ మండిపడ్డారు. గ్రామాలలో ఉండే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బి ఆర్ ఎస్ పార్టీ చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటికి, గడపకి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని, కొన్ని గ్రామాలలో ఇప్పటికి కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే ఉన్నాడులే మన కోసం తిరుగుతాడు అనుకుంటారనీ అన్నారు. అలాంటి ఆలోచన మంచిది కాదన్నారు. గ్రామాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పథకాలపై నోరు విప్పాలని కచ్చితంగా అభివృద్ధి పనులను గడపగడపకు తీసుకువెళ్లి ప్రతి ఒక్కరికి తెలియచేయాలని కార్యకర్తలకు సూచించారు మీకే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పథకాలతో ధైర్యంగా వెళ్ళి ఓటు అడగాలిని అప్పుడే గెలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి, పిసిసి మెంబర్ దశ్రు నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్,ఇనుగుర్తి మండల పార్టీ అధ్యక్షుడు కూరెల్లి సతీష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ చిదురాల వసంత రావు, ఎండీ ఆయుబ్ ఖాన్,చింతకుంట్ల యాదగిరి,సంకేపెల్లి నారాయణ రెడ్డి,వీరన్న,మండల నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ వెంకన్న,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ యాదవ్,మండల అధ్యక్షుడు గొల్లపల్లి మహేందర్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు,మండల నాయకులు,జిల్లా నాయకులు,యువజన కాంగ్రెస్, తదితరులు పాల్గొన్నారు....

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ గెలిపించాలి

**- మహబూబాబాద్ పార్లమెంట్, నియోజకవర్గం ల సన్నాహక సమావేశంలో పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్, డిసిసి అధ్యక్షులు.. జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి**



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూలై 2:** ఈనెల 4న హైదరాబాద్ లో జరిగే కాంగ్రెస్ పార్టీ సమావేశానికి ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రానున్నారని,అన్ని నియోజకవర్గాల నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి రావాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ పేర్కొన్నారు.బుధవారం మహబూబాబాద్ జిల్లాలో పోట్ల నాగేశ్వర్ రావు ఆద్వర్యంలో జరుగుతున్న సన్నాహక సమావేశంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్, ప్రభుత్వ విప్ డా రామచంద్రనాయక్,డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ రెడ్డి,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్ రావు,మహబూబాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రఘుమయి,భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య,స్వర్ణ కుమారి పీసిసి జనరల్ సెక్రటరీ ,ప్రధాన కార్యదర్శి,సీతారాం, మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి పాల్గొన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ 4వ తేదీన హైదరాబాద్లో జరిగే సభకి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలోని అన్ని నియోజవర్గాల నుండి కార్యకర్తలను సభకు తీసుకెళ్లేందుకు ఆయా నియోజకవర్గాల ఇంచార్జిలు పూర్తి బాధ్యతలు వహించాలని అన్నారు.రాబోయే 2029 వరకు అబ్జర్వర్లు గా ఉంటారు.మనం చేసే ప్రతి కార్యక్రమంలో వీరు భాగస్వామ్యం అయి ఉంటారు.మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలో గత ప్రభుత్వం చేసిన అభివృద్ధికి 10 రెట్ల అభివృద్ధి 15 నెలలో చేసిన ఘనత మన కాంగ్రెస్ పార్టీ ధీ అని ఈ సందర్భంగా తెలియజేశారు.ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు చాలా సంతోషముగా ఉంది.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారులోకి వచ్చిన 18 నెలల కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ, ఇలా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, డైరెక్టర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆపరేషన్ స్మైల్ ముస్కాలను పకడ్బందీగా అమలు చేయాలి

● బాల కార్మికుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి, ఆపరేషన్ స్మైల్, ముస్కాన్లను పకడ్బందీగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలి: జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జులై 2:** బాల కార్మికుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ, ఆపరేషన్ స్మైల్, ముస్కాన్లను పకడ్బందీగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలనీ, జిల్లా కలెక్టర్ సంబంధిత సిబ్బందిని ఆదేశించారు,బుధవారం కలెక్టరేట్ ఎన్ఐసి హాలులో సమావేశం నిర్వహించారు, ఆయన మాట్లాడుతూ జిల్లాలో బాల కార్మిక నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు,గత సంవత్సరం ఆపరేషన్ స్మైల్- 25 కార్యక్రమంలో భాగంగా వివిధ డిపార్ట్మెంటులో కలిసి పనిచేసే 25, మంది పిల్లలను రిస్కు చేయడం జరిగిందని, అందులో భాగంగా 14 మంది యజమానులపై వివిధ పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందన్నారు, రాజస్థాన్1, బీహార్1, ఉత్తరప్రదేశ్ 2, కర్ణాటక 1, ఆంధ్రప్రదేశ్ 1, తెలంగాణ 18 ప్రాంతాల కు చెందిన పిల్లలను వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందన్నారు,ఆపరేషన్ ముస్కాన్-24, కార్యక్రమంలో భాగంగా గత సంవత్సరంలో 22, మంది పిల్లలను రెస్కు చేయడం జరిగిందని, అందులో చత్తీస్గడ్ 1, ఒడిష1, తెలంగాణ 19, లలో కలిపి వారి నివాస ప్రాంతాలకు పంపించి తల్లిదండ్రులకు అప్పగించనైనదన్నారు, డ్రాప్ అవుట్ అయిన పిల్లలకు ఒకేషనల్, తదితర కోర్సులు నిర్వహించాలని, అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్వహణకు ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు,బాల కార్మిక నిర్మూలనకు తెలిపిన చట్టాలను శత్రుస్థాయిలో సంబంధిత విభాగాలు పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు,ఈ సమావేశంలో పాల్గొన్న సిడబ్ల్యుసి చైర్ పర్సన్ నాగవాణి, సంబంధిత విభాగాల అధికారుల అభిప్రాయాలు తీసుకున్నారు,అనంతరం జూలై 1- 31 వరకు జరిగే ఆపరేషన్ ముస్కాన్ - XI , అనే పోస్టర్ ను ఆవిష్కరించారు, చిన్నపిల్లలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న ఈ క్రింద చూపిన నెంబర్లలో సంప్రదించాలని ఆయన సూచించారు,చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్స్1098 , 112 ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ అధికారిని శిరీష, డి.ఎస్.పి తిరుపతిరావు, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ.రవీందర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, సిడబ్ల్యుసి చైర్పర్సన్ నాగవాణి, సంబంధిత విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూలి నరసింగరావు దశదిన కార్యక్రమం

● బీఆర్ఎస్ యువ నాయకులు మురళీకృష్ణ యాదవ్



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 02:** షాద్ నగర్ పట్టణం వి6 రిపోర్టర్ రాజేష్ తండ్రి నూలి నర్సింగరావు గారు ఇటీవల మృతి చెందారు. ఈరోజు రెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళు లర్పించిన బీఆర్ఎస్ యువ నాయకులు వై. మురళీకృష్ణ యాదవ్.. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నటరాజ్, నాయకులు పిల్లి శేఖర్ జూపల్లి శంకర్, చిన్న యాదగిరి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ రావు సుందరగిరి

# నూతన బాధ్యతలు

● వరంగల్, ఖమ్మం విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అదనపు ఎస్పీగా నియామకం



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి. సైదులు),జూలై 2:** వరంగల్,ఖమ్మం జిల్లాల (మాజీ) విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగానికి శ్రీనివాస్ రావు సుందరగిరిఅదనపు పోలీసు సూపరింటెండెంట్గా నియమితులయ్యారు.ఆయన బుధవారం తన నూతన పదవిలో బాధ్యతలు స్వీకరించనున్నారు.శ్రీనివాస్ రావు గతంలో వర్ధన్నపేట గణపురం ప్రాంతాలలో ఏసీపీగా విజయవంతంగా విధులు నిర్వహించారు. తన నిబద్ధత, నైతిక విలువలు, మరియు ప్రజల పట్ల సానుభూతితో కూడిన పనితీరుకు ఆయన పేరు ప్రఖ్యాతులు పొందారు. వృత్తిపరమైన సేవలతో పాటు శ్రీనివాస్ రావుకు బ్యాడ్మింటన్పై ప్రత్యేక ఆసక్తి ఉంది.ఈ సందర్భంగా వరంగల్ క్లబ్కు చెందిన షటిల్ బ్యాడ్మింటన్, టెన్నిస్ క్రీడాకారులందరూ క్లబ్లోనే ఆయనను ఘనంగా సన్మానించారు.శ్రీనివాస్ రావు సుందరగిరి కి మా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో ఆయన ఉన్నత పదవుల్లో సేవలందించాలని ఆశిస్తున్నాము.ఈ కార్యక్రమానికి పీవీ రావు, డా.రమేష్ కుమార్, డా. వెంకట్,నాగకిషన్,పుల్లూరి వైకుంఠం,చిప్పారి రాజేందర్, కుమార స్వామి, రజినికాంత్, శేఖర్, బాబు రెడ్డి (న్యాయవాది),బిహారి,డా. ఎర్రగట్టు స్వామి. వీరంతా హాజరై, తమ మద్దతును తెలపడమే కాకుండా, ఈ వేడుకకు మరింత శోభను తీసుకొచ్చారు.

# రైతులకు వానాకాలం సీజన్లో సరఫరా జరుగుతున్న యూరియా నిల్వలు, అమ్మకాలపై పరిశీలన

● వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 2:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని వివిధ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో వానాకాలం సీజన్లో రైతులకు సరఫరా జరుగుతున్న యూరియా పై పర్యవేక్షణ చేయడం జరిగింది. వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద నెక్కొండ మండలం రెడ్లవాడ,గ్రామంలోనీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ద్వారా రైతులకు ప్రస్తుత వానాకాలం సీజన్ కు సంబంధించి సరఫరా జరుగుచున్న యూరియా అమ్మకాలు మరియు నిల్వలను పరిశీలించి రైతులతో మాట్లాడారు, రైతులకు ప్రభుత్వం ద్వారా పంటలకు కావలసిన యూరియా ను, అందుబాటులో ఉంచబడును, రైతులు యూరియా కోసం ఆందోళన చెందకూడదు,రైతులు సమయానుసారం మరియు పంట దశలను బట్టి యూరియా కొనుగోలు చేయాలని, అవసరానికి మించి యూరియా ను తీసుకెళ్ళొద్దని తెలిపారు.సహకార సంఘాలు మరియు ఎరువుల డీలర్లు పాస్ మిషన్స్ ద్వారా మాత్రమే యూరియా అమ్మకాలు చేయాలని,యూరియా స్టాక్ నిల్వలలో వ్యత్యాసాలు లేకుండా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు.

# ఆయిల్ పామ్ సాగుతో అధిక ఆదాయం

● ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ మేళా

● ఆయిల్ పామ్ గెలల కోత పండగ

● మహోత్సవంలో పాల్గొన్న వ్యవసాయ, ఉద్యాన, టి. జి. ఆయిల్ ఫెడ్ అధికారులు...



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూలై 2:** బుధవారం కురవి మండలం తాల్లసంకీస గ్రామంలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ మేళా కార్యక్రమం నిర్వహించి, ఆయిల్ పామ్ మొక్కలు నాటారు.జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో 8000 ఎకరాల పైగా పామాయిల్ సాగు అవుతుంది,1350 ఎకరాలలో పామాయిల్ గెలలు దిగుబడి మొదలై ప్రతి రైతు ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం పొందుతున్నారు. ఈ సంవత్సరానికి గాను 4500 ఎకరాల లక్ష్యం తో ఇప్పటి వరకు 663 ఎకరాలలో మొక్కలు నాటడానికి రైతులు అనుమతి పొందినారు.ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి అవసరాల నిమిత్తం అన్ని రకాల కూరగాయలను సాగు చేసుకోవాలి. కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రోట్రేస్లలో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలి.బోర్ల క్రింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, పూలు, మల్బరీ, పలు రకాల ఉద్యాన పంటలు సాగు చేయాలి - మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు - ప్రత్యామ్నాయ పంటల సాగు - గడప గడపకు ఆయిల్ పామ్ సాగు - ఒక ఎకరానికి పామాయిల్ గెలల దిగుబడి పది టన్నులు - ఒక ఎకరానికి లక్షకు పైగా ఆదాయం - నెలనెలా స్థిరమైన ఆదాయం - ఆయిల్ పామ్ తోనే సాధ్యం.ఈ కార్యక్రమంలో రైతులు ప్రతాపనేని పుల్లయ్య, ఉపేందర్, అబ్దుల్, వెంకన్న, బుచా బానోత్, బానోత్ పూజారామ్, బానోత్ పిక్లా, బానోత్ బుజ్జి, సేవువ, ధర్మము, తోట వెర్రన్న, తోట లింగయ్య, బరిపాల రమేష్, పదిర రాజు, , సహాయ వ్యవసాయ సంచాలకులు ఎ. శ్రీనివాస్, ఉద్యాన అధికారి ఆర్. శాంతి ప్రియ, వ్యవసాయ విస్తరణ అధికారి రమేష్, టి. జి. ఆయిల్ ఫెడ్ క్షేత్ర సిబ్బంది నాగరాజు, జి. చంద్ర ప్రకాష్, కార్యాలయ సూపరింటెండెంట్ ఆర్.శ్రీనివాస రావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి మరియు బిందు సేద్య ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

# నిమ్స్ ఆసుపత్రి నందు చికిత్సకై ఎల్వోసీ అందజేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

● కొత్తపేట గ్రామానికి చెందిన చెన్నకేశవులుకు 2.50 లక్షల ఎల్వోసీ అందజేత



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 02:** షాద్ నగర్ నియోజకవర్గంలోని కేశంపేట్ మండలం కొత్తపేట గ్రామానికి చెందిన గుండు చెన్నకేశవులు కి నిమ్స్ ఆసుపత్రి నందు చికిత్స కై ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 2 లక్షల 50 వేల రూపాయలు మంజూరు అయ్యాయి. బుధవారం హైదరాబాద్ లో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదగా బాధితుడు చెన్నకేశవులు కుమారుడికి ఎల్వోసీ పత్రాన్ని అందజేశారు. ప్రజలకు వైద్య భారం పడకుండా సదరు కుటుంబాన్ని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ తెలిపారు.

# వి6 రిపోర్టర్ రాజేష్ తండ్రి దశదినకర్మ కార్యక్రమం

- రాజేష్ తండ్రి నర్సింగ్ రావు చిత్ర పటానికి నీవాళులు అర్పించి సంతాపం తెలిపిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 02:** షాద్ నగర్ పట్టణ ప్రముఖ వి6 రిపోర్టర్ రాజేష్ తండ్రి నూలి నర్సింగ్ రావు ఇటీవల కాలం లో స్వర్గస్తులు అయిన కారణంగా ఏర్పాటు చేసిన దశదినకర్మ కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి నివాళులర్పించి సంతాపాన్ని తెలియజేశారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్ ,వి6 రిపోర్టర్ రాజేష్, నమస్తే తెలంగాణ రిపోర్టర్ క్రిష్ణ మరియు సంతోష్ బీఆర్ఎస్ యువ నాయకులు దినేష్ సాగర్ మధు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లాలోని మండలాల్లో నమోదైన వర్షపాతం వివరాలు

1.కొత్తగూడ : 20.2, 2. గంగారం : 28.6, 3. బయ్యారం : 64.8, 4.Garla : 87.8, 5.Dornakal : 43.4, 6.Kuravi.: 50.8, 7.Mahabubabad: 52.6, 8.Gudur. : 62.8, 9. Kesamudram: 68.0,10.Nellikudur :41.8, 11. Narsimhulapet :18.4, 12.Chinnagudur : 27.2, 13. Maripeda: 24.6, 14.Danthalapalle:11.4, 15.Thorrur : 16.4, 16.Peddavangara. : 12.4, Total 631.2 mms District Avg: 39.5 mms

# కేపీఆర్ స్మారక అలిండియా ఫిడే రేటంగ్ చెస్ టోర్నమెంట్ ఛాంపియన్ ఇమ్రాన్

● ముగిసిన ఆలిండియా ఫిడే రేటింగ్ చెస్ టోర్నమెంట్




**తొలి అక్షరం/హైదరాబాద్, జులై 02:** హైదరాబాద్ జిల్లా చెస్ సంఘం (హెచ్ డీసీఎ) ఆదివారంలో జరిగిన కోనేరు పూర్ణచంద్రరావు (కేపీఆర్) స్మారక ఆలిండియా ఫిడే రేటింగ్ చెస్ టోర్నమెంట్లో ఆంధ్రప్రదేశ్ కు చెందిన మహమ్మద్ ఇమ్రాన్ ఛాంపియన్ గా నిలిచాడు. లాల్ బహదూర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఈ ఆలిండియా ఫిడే రేటింగ్ చెస్ టోర్నమెంట్లో మొత్తం 556 మంది క్రీడాకారులు పోటీపడ్డారు. స్విస్ ఫార్మాట్ లో 9 రౌండ్ లు నిర్వహించారు. నిర్ణీత 9 రౌండ్ల తర్వాత అంతర్జాతీయ మాస్టర్ (ఐఎం) ఇమ్రాన్ 8 గేముల్లో గెలిచిన ఇమ్రాన్ మరో గేమను డ్రా చేసుకున్ని ఇమ్రాన్ 8.5 పాయింటులతో అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు. రాఘవ్ శ్రీవత్సవ్ (తెలంగాణ ), టీ ఎం అభిషేక్ (కేరళ), జేపి కరణ్ (కేరళ) 8 పాయింట్లతో ఉమ్మడిగా రెండో స్థానంలో నిలిచారు. అయితే మెరుగైన టైబ్రేక్ స్కోరు ఆధారంగా ర్యాంకింగ్ ను వర్గీకరించారు.రాఘవ్ కు రెండో స్థానం ఖరారు కాగా, అభిషేకు మూడో స్థానం,కరణ్ కు నాలుగో స్థానం లభించాయి. విజేతగా నిలిచిన ఇమ్రాన్ కు విన్నర్ ట్రోఫీతో పాటు రూ. 75 వేలు నగదు పురస్కారం అందజేశారు. బహుమతి ప్రధనోత్సవానికి కోనేరు పూర్ణచంద్రరావు కుమారుడు, ద్రోణాచారి అవార్డు గ్రహీత , కోనేరు హంపి తండ్రి కోనేరు అశోక్ తో పాటు తెలంగాణ ఒలంపిక్ సంఘం జనరల్ సెక్రెటరీ మల్లారెడ్డి, (హెచ్ డిసిఏ)అధ్యక్షుడు కేఎస్ ప్రసాద్,అధ్యక్షులు రెడ్డి రెడ్డి లక్ష్మి, జనరల్ సెక్రెటరీ జయచంద్ర, కోశాధికారి పుణ్యవతి,చీఫ్ ఆర్బిటర్ ఆర్ చంద్రమౌళి, శ్రీరామ్,సుంజయ్,మాంగ్య, జగన్, ప్రేమ్ సాగర్,నీరజ్, సురేష్ బాలాజీ,మణికంఠం,రవి పాల్గొన్నారు






## నటనను వదిలేశానంటూ రూమర్లు

### - అలాంటిదేమీ లేదన్న నటి కోమలి ప్రసాద్

లుగు చిత్రసీమలో తనదైన ముద్ర వేసుకుని నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది కోమలి ప్రసాద్. ఇటీవల నాని 'హిట్ 3' మూవీలో ముఖ్యపాత్ర పోషించిన ఈ ముద్దుగుమ్మ, త్వరలో 'శశివదనే' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. అయితే ఈ నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా ఆమె గురించి కొన్ని అబద్ధపు పుకార్లు చక్కర్లు కొడుతున్నాయి. నటనకు గుడ్ బై చెబుతూ డాక్టర్ వృత్తిలోకి మారిపోయింది అని పుకార్లు వినిపించడంతో, కోమలి తానే స్వయంగా స్పందించారు.. 'అందరికీ నమస్కారం. ఇటీవల నా గురించి డాక్టర్‌గా మారిపోయానని, నటనను పూర్తిగా వదిలేశానని కొన్ని అసత్య వార్తలు ప్రచారంలో ఉన్నాయి. కొందరు ప్రముఖ మీడియా సంస్థలు కూడా దీనిని నిజమైందన్నట్లుగా ప్రచారం చేయడం బాధాకరం. ఇది పూర్తిగా అసత్యం. నిజానికి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ సినిమాల్లో నా స్థానం సంపాదించుకున్నాను. ఆ శివుని ఆశీస్సులతో నా నటనా ప్రస్థానం కొనసాగుతోంది. ఈ రకమైన రూమర్లు నాలోను, నా శ్రేయోభిలాషుల్లోను అనవసరంగా ఆందోళన కలిగిస్తున్నాయి. ఇలాంటి తప్పుడు వార్తలు వ్యాప్తి చెందకూడదని మనస్ఫూర్తి వేడుకుంటున్నాను. అందుకే ఈ పోస్ట్ ద్వారా నిజాన్ని మీ అందరితో పంచుకోవాలనుకున్నాను. నటన నాకు ఒక్క ఉద్యోగం మాత్రమే కాదు.. అది నా జీవన విధానం. చివరి శ్వాస వరకు నేను నటనతోనే జీవించాలనుకుంటున్నాను. ప్రస్తుతం కొత్త స్క్రిప్ట్‌లను ఎంతో జాగ్రత్తగా ఎంపిక చేసుకుంటున్నాను. త్వరలోనే మీ అందరినీ గర్వపడేలా చేసే కొత్త ప్రాజెక్ట్‌ల వివరాలతో మీ ముందుకు వస్తాను. నా ప్రయాణంలో వెన్నెముకలా నిలిచిన నా శ్రేయోభిలాషులకు, నన్ను నమ్మిన ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు' అని కోమలి ప్రసాద్ తేల్చిచెప్పింది.

## వార్-2ను తెలుగులో రిలీజ్ చేయనున్న నాగవంశీ



యంగ్ టైగర్ ఎన్టీఆర్ భారీ యాక్షన్ మూవీ వార్ 2. బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్ తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నాడు.ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్, గ్లిమ్స్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేశాయి. ఎన్టీఆర్, హృతిక్ మధ్య వచ్చే యాక్షన్ ఎపిసోడ్స్ ఫ్యాన్స్ కు విజువల్ ఫీస్ట్ ఇస్తాయని యూనిట్ కూడా బలంగా నమ్ముతోంది. యష్ రాజ్ ఫిల్మ్ నిర్మిస్తున్న ఈ భారీ చిత్రం ఏడాది ఆగస్టు 14 న ఈ సినిమా వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది. ఈ సినిమా తెలుగు రైట్స్ ను సితార ఎంటె÷-టంల్గ÷నమెంట్స్ నాగవంశి సుమారు రూ. 90 కోట్లకు కొనుగులు చేసారు. తెలుగు సినిమా చరిత్రలో ఒక నాన్ తెలుగు సినిమాకు ఈ ధర పలకడం హిస్టరీ. కేవలం ఎన్టీఆర్ నటిస్తుండడంతోనే ఆ రేట్ పలికిందనేది వాస్తవం. అనుగుణంగానే వార్ 2 తెలుగు స్టేట్స్ రిలీజ్ ను అదే స్థాయిలో రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నాడు నాగవంశీ. ఆగస్టు 14న తెల్లవారు జామున షోస్ వేసేలా ఎ÷-లాన్ చేస్తున్నాడట. ఇప్పటికే అందుకు అందుకోసం థియేటర్స్ తో చర్చలు కూడా చేస్తున్నారట. భారీ యాక్షన్ ఎంటె÷-టంల్గ÷నర్ గా వస్తున్న వార్ 2 ను తెలుగు రాష్ట్రాల్లో( మొదటి రోజు బి÷-గగెస్ట్ నంబర్స్ ఉండబోతున్నాయి. అలాగే తమిళ సుపర్ స్టార్ రజనీకాంత్, లోకేష్ కనకరాజ్ కాంబోలో వస్తున్న పాన్ ఇండియా బి÷-గగెస్ట్ మల్టీస్టారర్ కూలీతో పోటీగా రిలీజ్ అవుతుంది వార్ 2.




## నెగెటివ్ ప్రచారానికి చెక్

### • మంచు విష్ణును ఫాలో అవుతానన్న దిల్ రాజు

నెగెటివ్ ట్రోలింగ్‌ని, ఫేక్ రివ్యూస్‌ని అరికట్టడంలో మంచు విష్ణుని ఫాలో అవుతాం అని ప్రముఖ నిర్మాత దిల్ రాజు అన్నారు.. 'కన్నప్ప' మూవీ విషయంలో ఆయన తీసుకున్న నిర్ణయం చాలా ఉపయోగపడేదని అభినందించాడు. ఇకపై మేము కూడా అదే ఫాలో అవుతామని చెప్పారు. మంచు విష్ణు నటించిన 'కన్నప్ప' జూన్ 27న ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమా రిలీజ్‌కి రెండు రోజుల ముందే మంచు విష్ణు ఓ హెచ్చరికను జారీ చేశారు. 'కన్నప్ప' సినిమాని టా÷-గ్గ÷ట్‌గా చేసుకొని కావాలని ఎవరైన నెగెటివ్‌గా పోస్టులు పెట్టిన, వ్యక్తిగత టార్గెట్ చేసిన.. ఉద్దేశ్యపూర్వకంగా విమర్శలు చేస్తూ పరువుకు భంగం కలిగిస్తే కోర్టు ద్వారా చర్యలు తీసుకుంటాం' అని హెచ్చరిస్తూ పబ్లిక్ కాషన్ నోటీస్‌ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇది మంచి ఫలితాన్ని ఇచ్చింది. రిలీజ్ తర్వాత ఫేక్ రివ్యూస్, నెగెటివ్ ట్రోలింగ్ పెద్దగా జరగలేదు. ట్వీటర్‌లో సినిమాపై, మంచు ఫ్యామిలీపై నెగెటివ్ పోస్ట్‌లు పెట్టలేదు. సినిమాకు విమర్శల కంటే ప్రశంసలే ఎక్కువగా వచ్చాయి. అయితే ఈ విషయంలో దిల్ రాజు విష్ణు పద్దతికి ఫిదా అయ్యారు..ఆయన నిర్మించిన తాజా చిత్రం 'తమ్ముడు' జులై 4న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఆయన మీడియాతో ముచ్చటిస్తూ.. నెగెటిట్ ట్రోలింగ్‌పై స్పందించారు.. ' 'కన్నప్ప చిత్రబృందం మంచి నిర్ణయం తీసుకుంది. రిలీజ్‌కు ముందే అలా ఒక హెచ్చరిక జారీచేసింది.. దీంతో ఫేక్ రివ్యూస్, నెగెటివ్ ట్రోలింగ్, పైరసీ తగ్గిపోతుంది. అలా అని రివ్యూస్‌ని ఆపడం మా ఉద్దేశం కాదు. రివ్యూస్ రాయండి. కానీ రాసే ముందు ఒక్కసారి ఆలోచించండి. సినిమాపై కావాలని నెగెటివ్‌గా రాస్తే.. ఎక్కువగా నష్టపోయేది నిర్మాత మాత్రమే. హీరోలు, దర్శకులు ఈ సినిమా కాకపోతే మరో సినిమాతో హిట్ కొడతారు. కానీ నిర్మాత అయితే ఆ సినిమాకు డబ్బులు పోగొట్టుకోవాల్సిందే కదా అది దృష్టిలో పెట్టుకొని జన్యూన్‌గా రివ్యూస్ ఇవ్వండి. దయచేసి హెల్ప్ చేయకపోయినా పర్లేదు ..డ్యామేజ్ మాత్రం చేయద్దు' అని దిల్ రాజు విజ్ఞప్తి చేశాడు.


## రామాయణం ఫస్ట్ పార్ట్ షూట్ పూర్తి

### • నేడు గ్లింప్స్ విడుదల అంటూ ప్రచారం




బాలీవుడ్‌లోని ప్రముఖ దర్శకుల్లో ఒకరైన నితేష్ తివారీ దర్శకత్వంలో రూపొందుతోన్న పాన్-ఇండియా మైథలాజికల్ మూవీ 'రామాయణ' .తొలి భాగం షూటింగ్ పూర్తి చేసుకున్నట్లు సమాచారం. భారీ స్థాయిలో రూపొందుతోన్న ఈ సినిమా దేశవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానుల్లో భారీ అంచనాలు పెంచుతుంది. ఇందులో రణబీర్ కపూర్ శ్రీరాముడిగా, సాయి పల్లవి సీతగా కనిపించనుండగా, కన్నడ రాక్‌స్టార్ యష్ రావణుడి పాత్రలో నటిస్తున్నారు. అలాగే కాజల్ అగర్వాల్ మండోదరి పాత్రలో నటించనుందన్న వార్తలు వెలువడుతున్నాయి. తాజాగా షూటింగ్ పూర్తి చేసుకున్న సందర్భంగా సినిమా యూనిట్ కేక్ కట్ చేస్తూ జరుపుకున్న సంబరాలు సోషల్ మీడియాను హీటెక్కిస్తున్నాయి. ఫోటోలు, వీడియోలు ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నాయి. ఈ చిత్రం రెండు భాగాలుగా తెరకెక్కుతోంది. తొలి భాగాన్ని 2026 దీపావళికి, రెండో భాగాన్ని 2027 దీపావళికి విడుదల చేయాలని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. షూటింగ్ పూర్తయినందున, సినిమాకు సంబంధించిన గ్లింప్స్ వీడియోను జూలై 3న విడుదల చేయనున్నట్లు సమాచారం. ఈ ఈవెంట్‌కు టీమ్ మొత్తం హాజరుకానున్నారు. బెంగళూర్‌లో జరగనున్న ఈ కార్యక్రమం కోసం తారలంతా అక్కడికి బయల్దేరుతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చిత్రంలో లక్ష్మణుడిగా రవి దూబే కనిపించనుండగా, కైకేయిగా లారా దత్తా, శూర్పణఖగా రకుల్ ప్రీత్ సింగ్, హనుమాన్‌గా సన్నీ డియోల్, దశరథుడిగా అరుణ్ గోవిల్ కనిపించి అలరించనున్నారు. ఇక యష్ ఈ చిత్రంలో నటించడమే కాకుండా, సినిమాని నిర్మిస్తున్నారు. ఈ సినిమా తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషలతో పాటు పలు ఇతర భారతీయ భాషల్లో విడుదల కానుంది. భారీ స్థాయిలో నిర్మితమవుతున్న ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి మరిన్ని అప్‌డేట్స్ త్వరలో వెల్లడించనున్నట్లు చిత్ర బృందం తెలిపింది. రామాయణం రూపంలో భారతీయ సినీ చరిత్రలో మరో విజువల్ వండర్ రాబోతుందన్న ఊహలు జోరుగా వినిపిస్తున్నాయి.

## పొట్టి గౌనులో పెద్ద పాప



బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన ఎంతో మంది స్టార్ కిడ్స్‌లో సారా అలీ ఖాన్ ఒకరు. ఈమె సినిమాలపై ఆసక్తితో 2018లో కేదార్‌నాథ్ సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమాతో నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది. అంతే కాకుండా ఆ సినిమా కమర్షియల్‌గా మంచి విజయాన్ని కట్టబెట్టింది. దాంతో సారా అలీ ఖాన్ కి బాలీవుడ్‌లో వరుస ఆఫర్లు వచ్చాయి. గత ఏడాది ఈమె నటించిన రెండు సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి.వాటిల్లో మర్డర్ ముబారక్ లో సారా నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఏ వాటన్ మేరే వాటన్ సినిమాలోనూ నటించి మెప్పించింది. ఇక ఈ ఏడాదిలోనూ సారా అలీ ఖాన్ బిజీ బిజీగా ఉంది. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది ఎక్కువ సినిమాలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ ఏడాదిలో స్కై ఫోర్స్ సినిమాలో నటించింది. ఆ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది.ఇక సోషల్ మీడియాలో సారా అలీ ఖాన్ రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఏకంగా 45 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న సారా అలీ ఖాన్ తాజాగా షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. పొట్టి గౌనులో ఆకట్టుకుంది. ఈ రేంజ్‌లో అందాల ఆరబోత కేవలం సారా అలీ ఖాన్‌కే సాధ్యం అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.అందంగా కనిపించే సారా అలీ ఖాన్ అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. స్కిన్ టోన్ ఔట్ ఫిట్‌లో సాధారణంగా ముద్దుగుమ్మలు ఎబ్బెట్టుగా ఉంటారు. కానీ ఈ ఫోటోల్లో మాత్రం ఆమె చాలా అందంగా కనిపిస్తుంది. అంతే కాకుండా అంతకు మించి అన్నట్లుగా ముద్దుగుమ్మ ఆకట్టుకుంటూ ఉంది.

## విశ్వంభర గ్రాఫిక్స్ హాలివుడ్‌కు అప్పగింత



తెలుగు ఫిల్మ్ ఇండస్టీ నుంచి వస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియన్ మూవీలలో 'విశ్వంభర' ఒకటి. అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో త్రిష కథానాయికగా నటిస్తుండగా.. వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం వీఎఫ్ఎక్స్ పనుల్లో బిజీగా గడుపుతుంది. సినిమా టీజర్‌పై విపరీతంగా ట్రోల్స్ రావడంతో గ్రాఫిక్స్‌పై మరింత కష్టపడుతున్నారు మేకర్స్. అయితే ఈ సినిమా గ్రాఫిక్స్‌కి సంబంధించి తాజాగా ఒక వార్త వైరల్‌గా మారింది. ఈ సినిమా గ్రాఫిక్స్ పనులను హాలీవుడ్‌కి చెందిన వీఎఫ్ఎక్స్ స్టూడియోకి అప్పగించినట్లు తెలుస్తుంది. ఈ హాలీవుడ్ స్టూడియో విశ్వంభర సినిమాకు సాలిడ్ అవుట్ పుట్‌ని అందించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ పనులు కంప్లీట్ అయిన అనంతరం సినిమా విడుదల తేదీని మేకర్స్ అనౌన్స్ చేయబోతున్నట్లు సమాచారం. మరోవైపు అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరు ఒక సినిమా చేస్తున్నాడు. కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం తెరకెక్కుతుంది. సోషియో ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తున్నారు.